www.peoplesnews.in

హైదరాబాద్

# పీపుల్స్ న్యూస్ దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 35 శుక్రవారం, జూన్ 19, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad




## ఆధార్ కార్డు ఐడెంటిటీకి మాత్రమే
# పరిమితం చేయాలి

- పౌరసత్వం, నివాస ధృవీకరణ తదితరాలకు వాడరాదు
- పిటిషన్‌పై సుప్రీం విచారణ



**న్యూఢిల్లీ,జూన్ 18 :** ఆధార్ కార్డు వినియోగంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీచేసింది ఆధార్ కార్డులను పౌరసత్వం, నివాసం, అడ్రస్ ధృవీకరణకు ప్రూఫ్ గా వాడుతున్నారని, ఇది కేవలం ఐడెంటిటీ వెరిఫికేషన్‌కు మాత్రమే పరిమితం చేయాలని దాఖలైన పిటిషన్ ను విచారణకు చేపట్టిన సుప్రీంకోర్టు.. కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు వెంటను స్పందించాలని సుప్రీంకోర్టు కోరింది. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ వి.మో హనలతో కూడిన ధర్మాసనం, న్యాయవాది అశ్విని కుమార్ ఉపాధ్యాయ్ పిటిషన్‌ను మిగతా2లో...

## హైదరాబాద్‌లో జనసేన
# కార్యాలయం

- నేడు ప్రారంభించనున్న పవన్ కళ్యాణ్




**హైదరాబాద్,జూన్ 18 :** నగరంలో జనసేన తెలంగాణ పార్టీ కార్యాలయాన్ని ఆ పార్టీ అధ్యక్షుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రారంభించనున్నారు. శుక్రవారం మధ్యాహ్నం 12.00 గంటలకు మల్కం చెరువు సమీపంలోని పార్టీ నూతన కార్యాలయాన్ని ఆయన ప్రారంభి స్తారు. ఈ నూతన కార్యాలయంతో తెలంగాణలో పార్టీ విస్తరణ కు పవన్ కల్యాణ్ శ్రీకారం చుట్టనున్నారని మిగతా2లో...



## వానాకాలం సాగుకు రైతులకు
# అండగా ప్రభుత్వం

- 30న రైతు భరోసా నిధులు విడుదల
- మధిర వేదికగా సిఎం రేవంత్ చేతుల మీదుగా అందచేత
- ఏడు రకాల సన్నాలకు బోనస్ ఇవ్వాలని నిర్ణయం
- కొనుగోళ్లలో కేంద్రం తీరుపై ఆగ్రహం
- కేబినేట్ భేటీలో పలు అంశాలపై చర్చ
- వివరాలు వెల్లడించిన మంత్రి ఉత్తమ్ కుమార్

**హైదరాబాద్,జూన్ 18 :** ఈనెల 30వ తేదీన రైతు భరోసా నిధులు విడుదల చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. గురువారం సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశమైంది. ఈ సమావేశంలో ఈ మేరకు కేబినెట్ నిర్ణయం తీసుకుంది. వరుసగా తొమ్మిది రోజుల పాటు రైతుల ఖాతాల్లో ప్రభుత్వం ఈ నిధులను జమ చేయనుంది. 30న ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని మధిరలో నిర్వహించే సభలో సీఎం రేవంత్ రెడ్డి

మిగతా2లో...

## ప్రభుత్వ భూముల కబ్జా
# నిరోధానికే హైడ్రా

- పేదల జోలికి వెళ్లకుండా..కబ్జాదారుల భరతం పడుతోంది
- హైదరాబాద్ కాలుష్యం నివారించేందుకే వనమహోత్సవం
- ఎవరు అడ్డుపడ్డా మూసీ ప్రక్షాళన కొనసాగుతుంది
- మూసీ మురికి కన్నా కల్వకుంట్ల విషం ప్రమాదం
- గుర్రంగూడ ఎకో పార్క్‌లో వనమహోత్సవం
- మొక్కను నాటి ప్రసంగించిన సిఎం రేవంత్ రెడ్డి



**రంగారెడ్డి,జూన్ 18 :**ఎవరైనా ప్రభుత్వ భూములను కబ్జా చేయాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. కబ్జాలతో ప్రజలకు సమస్యలు రాకూడదనే హైడ్రా తీసుకువచ్చామని ప్రస్తావించారు. హైడ్రాను ఒక భూతంలా కొందరు చూపెడుతు న్నారని ధ్వజమెత్తారు. హైడ్రా పేదల జోలికి వెళ్లదని.. కబ్జాదారుల భరతం పడుతుందని స్పష్టం చేశారు. గుర్రంగూడ ఎకో పార్క్‌ను కబ్జా చేయాలని కొంతమంది చూశారని ఆరోపించారు. వనస్థలిపురంలో దేవుడి భూములనూ కూడా కబ్జా పెట్టారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం గుర్రంగూడ ఎకో పార్క్‌లో వన మహోత్సవం కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. హరితనిధి ద్వారా నాగలింగం మొక్కను ముఖ్యమంత్రి నాటారు. రోబోటిక్ ఏనుగును ఆవిష్కరించారు. ఈ క్రమంలో గుర్రంగూడ ఎకో పార్క్ నమూనాను అటవీ అధికారులు.. సీఎంకి వివరించారు. ఎకో పార్క్‌లో రూ.35.50 కోట్లతో మిగతా2లో...

## పవన్ కళ్యాణ్‌పై ఎందుకు
# కేసు పెట్టలేదు

- కెటిఆర్ సిరిసిల్లకు విజిటింగ్ టూరిస్ట్
- టిఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత విమర్శలు




## మైనార్టీల అభివృద్ధికి
# ప్రభుత్వం కట్టుబడి ఉంది

- ఉర్దూ అకాడమీ గోల్డెన్ జూబ్లీ వేడుకల సందర్భంగా ముషాయిరా
- వేగంగా రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణం
- డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి



**హైదరాబాద్,జూన్ 18:** రాష్ట్రంలోని మైనార్టీల సామాజిక, ఆర్థిక, విద్యా భివృద్ధికి తమ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంద ని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఇందుకోసం బడ్జె ట్‌లో భారీగా నిధుల ను కేటాయించామని, వాటికి సంబంధించిన అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన వేగవంతం చేస్తున్నామని ఆయన వెల్లడించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో

మిగతా2లో...

# ఆర్టీసీ ఉద్యోగులకు శుభవార్త

- 11శాతం ఫిట్‌మెంట్ అమలుకు నిర్ణయం
- జూలై 1 నుంచే అమలు చేస్తామన్న మంత్రి పొన్నం



**హైదరాబాద్,జూన్ 18 :** తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు మంత్రి పొన్నం ప్రభాకర్ శుభవార్త చెప్పారు. ఆర్టీసీ సమ్మెలో ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగులకు జులై 1 నుంచి 11 శాతం ఫిట్‌మెంట్ అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. ఆర్టీసీ గుర్తింపు సంఘాల ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ఆదేశాలు జారీ చేశారు. గురువారం టీజీఎస్‌ఆర్టీసీ ఉన్నతాధికారులతో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా

మిగతా2లో...



# రామగుండం ఎరువులు మనకే కేటాయించాలి

- కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు ఢిల్లీ వెళతాం
- ఒక్క మొక్కజొన్న గింజకూడా కొనని కేంద్రం
- రైతుబీమా పథకం కింద ఎల్ఐసికి బీమా మొత్తం చెల్లింపు
- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి

**హైదరాబాద్,జూన్ 18 :** రామగుండం ఎరువులు పొందేలా కేంద్ర ప్రభుత్వంపై ఉద్యమిస్తామని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. ప్రతి నెల రెండు లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఇస్తామని అన్నారని.. కానీ హామీ ఇచ్చిన మేరకు కేంద్రం యూరియా సరఫరా ఎందుకు చేయట్లేదని ప్రశ్నించారు. గురువారం సచివాలయంలో మీడియాతో మంత్రి తుమ్మల మాట్లాడారు. ఢిల్లీకి వెళ్లి సరిపడా యూరియా

మిగతా2లో...

## కొత్త డార్క్ వెబ్‌గా
# టెలిగ్రామ్ యాప్

- నేరగాళ్లకు అడ్డాగా మారిన మెసేజింగ్ ప్లాట్‌ఫామ్
- కేంద్రప్రభుత్వం సంచలన ఆరోపణలు
- ఢిల్లీ హైకోర్టుకు నివేదిక సమర్పణ




**న్యూఢిల్లీ,జూన్ 18 :** మెసేజింగ్ ప్లాట్‌ఫామ్ టెలిగ్రామ్‌పై కేంద్రం సంచలన ఆరోపణలు చేసింది. ఈ యాప్‌ను 'కొత్త డార్క్ వెబ్'గా పేర్కొన్న కేంద్రం.. ఇది నేరగాళ్లకు అడ్డగా మారిందని ఆరోపించింది. సైబర్ నేరగాళ్లు, అతివాదులు, డ్రగ్ ముఠా సభ్యులు చట్టం నుంచి తప్పించుకునేందుకు ఈ యాప్ ను ఎక్కువగా వినియోగిస్తున్నారని దుయ్య బట్టింది. ఈ మేరకు ఢిల్లీ హైకోర్టుకు అఫిడవిట్ సమర్పించింది. నీట్ రీఎగ్జామ్ నేపథ్యంలో దేశంలో టెలిగ్రామ్ వినియోగంపై కేంద్రం ఇటీవల తాత్కాలిక నిషేధం విధించిన సంగతి తెలిసిందే. దీన్ని సవాల్ చేస్తూ మెసేజింగ్ ప్లాట్‌ఫామ్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయిం చింది. ఈ కేసు విచారణలో భాగంగా కేంద్రం గురువారం అఫిడవిట్ దాఖలు చేసింది. నీట్ యూజీ పరీక్ష పేపర్ లీకేజీ వ్యవహారం దేశవ్యాప్తంగా దుమారం లేపిన నేపథ్యంలో.. జూన్ 21న రీటెస్ట్ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అయితే, ఈ పరీక్షకు

మిగతా2లో...

# నెత్తురోడిన రాష్ట్ర రహదారులు

- వేర్వేరు ప్రమాదాల్లో 8మంది మృతి
- మేడ్చెల్ వద్ద ప్రమాదంలో ముగ్గురు మృతి
- వరంగల్ రహదారి ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం



**హైదరాబాద్,జూన్ 18 :** రాష్ట్రంలోని రహదారులు నెత్తురోడాయి. వేర్వేరు చోట్ల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఎనిమిది మంది మృతి చెందారు. హైదరాబాద్ - వరంగల్ జాతీయ రహదారిపై మినీ ట్రక్కును లారీ ఢీ కొట్టిన ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఇద్దరు మృతి చెందారు. ఎస్సై బండి శ్రవణ్

మిగతా2లో...

# ప్రభుత్వ భూముల కబ్జా నిరోధానికే హైడ్రా

(మొదటి పేజీ తరువాయి)

అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. గుర్రంగూడ రిజర్వ్ ఫారెస్ట్‌లో రూ.17.84 కోట్లతో అభివృద్ధి పనులని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. 2018లో కొందరి కుట్ర వల్ల కొడంగల్‌లో ఓడిపోయానని చెప్పుకొచ్చారు. ఇక తాను ఏమీ చేయలేనని కొందరు భావించారని అన్నారు. మల్కాజ్‌గిరి ప్రజలు తనను ఎంపీగా గెలిపించారని తెలిపారు. ప్రశ్నించే గొంతు ఉండాలని నాడు ఎంపీగా తనను గెలిపించారని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. తనను ఓడించాలని కొందరు ఎన్నో కుట్రలు పన్నారని ధ్వజమెత్తారు. ఇక్కడి ప్రజల అభిమానమే తనను ముఖ్యమంత్రిగా నిలబెట్టిందని వివరించారు. ఎల్బీనగర్ ప్రజలు తనకు 30 వేలకుపైగా ఓట్ల మెజారిటీ ఇచ్చారని అన్నారు. తన సొంతూరు కొండారెడ్డిపల్లి లాంటిదే తనకు ఎల్బీనగర్ అని అభివర్ణించారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో ఎల్బీనగర్ అభివృద్ధిని పట్టించుకోలేదని మండిపడ్డారు. సీఎంగా ఎల్బీనగర్ సమస్యల పరిష్కారానికి తాను కృషి చేస్తానని మాటిచ్చారు. రంగారెడ్డి జిల్లాకు అన్నివిధాలా అండగా నిలుస్తున్నామని స్పష్టం చేశారు. కోహెడలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మించామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కాలుష్య కోరల్లో చిక్కుకుని ఢిల్లీ ప్రజలు బాధపడుతున్నారని సీఎం వ్యాఖ్యానించారు. మన హైదరాబాద్‌కు అలాంటి పరిస్థితి రావొద్దనే మొక్కల పెంపకాన్ని ప్రోత్సాహిస్తున్నామని వివరించారు. మూసీ పునరుజ్జీవం చేస్తామంటే కొందరు అడ్డుపడుతున్నారని ఆగ్రహించారు. మూసీ ఒడ్డున నివసిస్తున్న ప్రజలను తరలించి.. అభివృద్ధి చేస్తామంటే కొందరు మోకాలడ్డుతున్నారని మండిపడ్డారు. 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీకి ప్రణాళికలు సిద్ధం చేశామని స్పష్టం చేశారు. ఫ్యూచర్ సిటీ కడతామంటే మళ్లీ ఫార్మా కంపెనీలు తెస్తామంటున్నారని చెప్పుకొచ్చారు. ఫ్యూచర్ లేనివాళ్లు ఫ్యూచర్ సిటీ రద్దు చేస్తామంటున్నారని దుయ్యబట్టారు. ముందు సిద్దిపేట గెలిచిరండి.. ఆ తర్వాత రద్దుపై మాట్లాడదామని హితవు పలికారు. 60 శాతం గ్రీనరీ పెంచుతామంటే కేసులు వేశారని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరేమనుకున్నా మూసీ నది ప్రక్షాళన చేసి తీరుతామని రేవంత్‌రెడ్డి అన్నారు. గండిపేట నుంచి గౌరెల్లి వరకు 55 కి.మీ మేర ఈ పనులు చేపడతామని చెప్పారు. సబర్మతి, గంగా రివర్‌ఫ్రంట్‌ల కంటే మెరుగ్గా అంతర్జాతీయ స్థాయిలో దీన్ని తీర్చిదిద్దుతామన్నారు. కాలుష్య రహిత వాతావరణం ప్రజలకు ఇవ్వాలని ప్రయత్నిస్తున్నాం. నగర అవసరాల కోసం 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నాం. ఫ్యూచర్ లేని నేతలు ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని చెబుతున్నారు. వాళ్ల ఫ్యూచర్‌ను ప్రజలు నిర్ణయిస్తే.. ఫాంహౌస్‌కు పరిమితమయ్యారు. ఫ్యూచర్‌సిటీని రద్దు చేస్తానన్న ఆయన ఈసారి సిద్దిపేటలో గెలవరు. కొందరు ఎన్జీటీలో కేసులు వేస్తున్నారు. మూసీలో



కాలుష్యం కంటే.. కల్వకుంట్ల వాళ్ల కడుపులో కాలుష్యమే ఎక్కువ. ఎవరు అడ్డుపడినా అంతర్జాతీయస్థాయిలో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మించి తీరుతాం అని అన్నారు. కేసీఆర్ ఫ్యామిలీపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. గుర్రంగూడలో జరిగిన ఈ కార్యక్రమంలో పలు అభివృద్ధి పనులను వర్చువల్ గా ప్రారంభించారు సీఎం రేవంత్. మూసీ పునరుజ్జీవం చేస్తామంటే అడ్డుపడుతున్నారని.. మూసీలో ఉండే కాలుష్యం కంటే కల్వకుంట్లోళ్ల కడుపులో విషం ఎక్కువని అన్నారు. మూసీ పునరుజ్జీవం వద్దంటున్న సుధీర్ రెడ్డి గతంలో మూసీ కార్పొరేషన్ చైర్మెన్ పదవి ఎలా తీసుకున్నారని ప్రశ్నించారు. భూకబ్జాలతో ప్రజలకు సమస్య రావొద్దని హైడ్రా తెచ్చామని... హైడ్రాను భూతంలా చూపిస్తున్నారని మండిపడ్డారు. హైడ్రా పేదల జోలికి వెళ్ళదని.. కబ్జాదారుల భరతం పడుతుందని అన్నారు. ఢిల్లీ కాలుష్య కోరల్లో చిక్కుకొని ప్రజలు ఇబ్బంది పడుతున్నారని.. మన హైదరాబాద్ కు ఆ పరిస్థితి రావొద్దని మొక్కల పెంపకం చేపట్టామని అన్నారు.

# మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

(మొదటి పేజీ తరువాయి)

మైనార్టీల సంక్షేమం, వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శనివారం ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు. ఉర్దూ అకాడమీ స్వర్ణోత్సవాల సందర్భంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌తో పాటు అన్ని జిల్లా కేంద్రాల్లో ఉర్దూ సంస్కృతిని ప్రతిబింబించేలా పెద్ద ఎత్తున 'ముషాయిరా' (కవి సమ్మేళనాలు) నిర్వహించనున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఈ కార్యక్రమం నిర్వాహణకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలను అన్ని రకాల ఆధునిక హంగులు, వసతులతో నిర్మిస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 20 రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం పూర్తయి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయని, మరో 17 పాఠశాలలు నిర్మాణ దశలో ఉన్నాయని అధికారులు ఈ సందర్భంగా వివరించారు. దీనిపై భట్టి విక్రమార్క స్పందిస్తూ... అసంపూర్తిగా మిగిలిపోయిన మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల భవనాల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. పనులు ఎక్కడా ఆగకుండా ఒక నిర్ణీత టైమ్ క్యాలెండర్‌ను రూపొందించుకుని, దాని ప్రకారమే పనులు పూర్తయ్యేలా పర్యవేక్షణ చేయాలని, మిగిలిన 17 పాఠశాల భవనాలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. మైనార్టీ యువత స్వయం ఉపాధి రంగాల్లో రాణించేందుకు మరియు వారిని ఆర్థికంగా నిలబెట్టడానికి రాజీవ్ యువ వికాసం' పథకం ద్వారా పెద్ద ఎత్తున ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు తెలిపారు. ఈ పథకం అమలు చేయడానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని అధికారులను ఆదేశించారు. క్రిస్టియన్ మైనార్టీల సంక్షేమం కొరకు ప్రత్యేకంగా రూ. 50 కోట్లు ఖర్చు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ నిధులను క్రిస్టియన్ మైనార్టీ యువత స్వయం ఉపాధి రంగంలో రాణించడానికి తగిన ఆర్థిక ప్రోత్సాహం అందించడానికి కేటాయిస్తామన్నారు. మైనార్టీ సంస్థలకు సంబంధించిన విలువైన వక్ఫ్ మరియు ఇతర భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడేందుకు తగిన చట్టపరమైన రక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే, మైనార్టీల స్మశాన వాటికల చుట్టూ ప్రహరీ గోడల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని, ఇందుకోసం తక్షణమే ఒక సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. ముస్లిం జనాభా ఎక్కువగా ఉన్న జిల్లా, డివిజన్ కేంద్రాల్లో స్మశాన వాటికల ఏర్పాటుకు అవసరమైన స్థలాలను సేకరించి కేటాయించాల్సిందిగా జిల్లా కలెక్టర్లకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేయనున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు.

# వానాకాలం సాగుకు రైతులకు అండగా ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

ఈ నిధులను విడుదల చేయనున్నారు. రైతు భరోసా కింద రైతులకు ప్రభుత్వం ఏటా ఎకరానికి రూ.12 వేల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తోంది. ఈ పెట్టుబడి సాయాన్ని రెండు పంటల కాలాలకు ఖరీఫ్, రబీ కాలంలో విడగొట్టి, ప్రతి సీజన్‌కు ఎకరాకు రూ. 6,000 చొప్పున నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తోంది. మరోవైపు.. 23వ ప్రధాన మంత్రి కిసాన్ యోజన పథకం సంబంధిత నిధులను కేంద్రం ఈ నెల 20న విడుదల చేయనుంది. పశ్చిమ బెంగాల్‌లోని హుగ్లీ జిల్లాలోని తారకేశ్వర్‌లో జరిగే కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ నిధులను విడుదల చేయనున్నారు. దీంతో ఒక్కో రైతు ఖాతాలో రూ. 2 వేలు చొప్పున నగదు జమ కానుంది. దీంతో కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు 10 రోజుల తేడాతో రైతుల ఖాతాల్లో నగదు జమ చేయనున్నాయి. సచివాలయంలో మంత్రులతో ప్రత్యేకంగా నిర్వహించిన సమావేశంలో పలు అంశాలపై సీఎం చర్చించారు. హైదరాబాద్ మెట్రో రైలు, ధాన్యం కొనుగోళ్లు, వీబీజీ రాంజీ పథకం, కేంద్ర ప్రభుత్వ వైఖరి తదితర అంశాలపై మంత్రులతో చర్చలు జరిపారు. వానాకాలం రైతు భరోసా నిధులు విడుదల చేయాలని నిర్ణయం తీసుకున్నామని భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. జూన్ 30వ తేదీన మధిరలో రైతు సమ్మేళనం పేరిట నిర్వహించే బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి రైతు భరోసా నిధులు విడుదల చేస్తారని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకర్ల సమావేశంలో వివరించారు. ఏడు రకాల సన్నాలకు బోనస్ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. మార్కెట్లో వాటికి ఉన్న డిమాండ్ మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. మన రాష్ట్రం నుంచి కేంద్రం తక్కువ ధాన్యం సేకరించడంపై ఈ సమావేశంలో ఆందోళన వ్యక్తమైందని పేర్కొన్నారు. మొత్తం ధాన్యం కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా కేంద్రాన్ని డిమాండ్ చేశామని తెలిపారు. కేంద్రం కనీస మద్దతు ధర ఇచ్చి కొనే ధాన్యాన్ని మాత్రమే తెలంగాణ కొనాలని నిర్ణయించామన్నారు. ఎరువుల కోటాను వెంటనే విడుదల చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఇదే అంశంపై పలుమార్లు కేంద్రానికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖలు రాశారని గుర్తు చేశారు. త్వరలో ఢిల్లీకి వెళ్లి ఆయా అంశాలను కేంద్రానికి విజ్ఞప్తి చేయాలని నిర్ణయించామన్నారు. రామగుండంలో తయారయ్యే యూరియాలో అత్యధిక శాతాన్ని తెలంగాణకే కేటాయించాలని కేంద్రానికి స్పష్టం చేశారు.

# రామగుండం ఎరువులు మనకే కేటాయించాలి

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణకు ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతామని పేర్కొన్నారు. కేంద్రం ఎంఎస్పీ ప్రకటించి కొనుగోలు నుంచి తప్పుకుంటుందని మంత్రి తుమ్మల విమర్శించారు. ఒక్క గింజ మొక్కజొన్నని కూడా కేందప్రభుత్వం ఎందుకు కొనలేదని నిలదీశారు. ఈ విషయాన్ని తెలంగాణ రైతాంగంపై కక్ష అనుకోవాలా అన్నారు. కేంద్రంపై ఒత్తిడి పెంచేందుకు మంత్రుల బృందం ఢిల్లీకి వెళ్తామని స్పష్టం చేశారు. తొలకరి వర్షానికే విత్తనాలు వేస్తే రైతులు నష్టపోతారని చెప్పారు. రెండుసార్లు వర్షం పడితేనే సరిపడా తడి వస్తుందని.. అన్నదాతలు ఈ విషయాన్ని గమనించా లని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఇకపోతే రైతు మరణించిన సందర్భంలో వారి కుటుం బాలకు ఆర్థిక భరోసా కల్పించే రైతు బీమా పథకాన్ని ప్రభుత్వం అత్యంత బాధ్యతతో అమలు చేస్తోందన్నారు. ఎల్ఐసీకి చెల్లించాల్సిన మొత్తం వార్షిక ప్రీమియాన్ని ప్రభుత్వం ఇప్పటికే చెల్లించిందన్నారు. ల్గ÷తు బీమా పథకాన్ని నిలిపివేసినట్లు బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ప్రచారం పూర్తిగా అసత్యమని మంత్రి తుమ్మల అన్నారు. రైతు సంక్షేమం విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి రాజీ పడదని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రైతులకు ఉపయోగపడే ఏ ఒక్క పథకాన్ని నిలిపివేసిన దాఖలాలు లేవని, పథకాలను నిలిపివేసి రైతులను ఇబ్బందులకు గురిచేసిన చరిత్ర గత ప్రభుత్వానిదే అని దుయ్యబట్టారు. గత ప్రభుత్వం రైతులకు ఉపయోగపడే వ్యవసాయ యాంత్రీకరణ, సాయిల్ హెల్త్ టెస్ట్, సబ్సిడీపై విత్తనాలు వంటి పథకాలను నిలిపివేయడమే కాకుండా స్టేట్ వాటాను విడుదల చేయకుండా కేంద్ర ప్రాయోజిత పథకాలను సైతం రైతులకు దూరం చేసిందని విమర్శించారు. మా ప్రభుత్వం అధికారం లోకి రాగానే గత ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ను ఎలాంటి బేషజాలకు పోకుండా అమలు చేయడమే కాకుండా.. గత ప్రభు త్వం ఆపేసిన పథకాలను పునరుద్ధరిస్తూ రైతులకు అండగా నిలుస్తున్న ఘనత తమ ప్రభుత్వానిదే అని పేర్కొన్నారు.

# కొత్త డార్క్ వెబ్‌గా టెలిగ్రామ్ యాప్

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించిన కొన్ని ముఠాలు టెలిగ్రామ్ వేదికగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తూ ఇటీవల దీనిపై కేంద్రం తాత్కాలిక నిషేధం విధించింది. ప్రశ్నపత్రాల లీకేజీ, తప్పుడు వార్తల వ్యాప్తిని నివారించేందుకు, మోసపూరిత నెట్‌వర్క్‌లను అరికట్టడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రం తెలిపింది. జూన్ 22 వరకు ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయని వెల్లడించింది. ఈ సందర్భంగా క్రిమినల్ నెట్‌వర్క్‌లు, అతివాద ముఠాలు, సైబర్ నేరగాళ్లు ఈ యాప్‌ను దుర్వినియోగం చేస్తున్న తీరును కేంద్రం అందులో వివరించింది. గోప్యతకు సంబంధించి టెలిగ్రామ్‌లో ఉన్న అధునాతన ఫీచర్లు క్రిమినల్ నెట్‌వర్క్‌లను ఎక్కువగా ఆకర్షిస్తున్నాయని పేర్కొంది. ఇందులోని ప్రైవసీ సెట్టింగ్‌లతో యూజర్లు తమ టెలిగ్రామ్ ఐడీలు, ఫోన్ నంబర్లు వంటి గుర్తింపు వివరాలను దాచిపెట్టేందుకు వీలు లభిస్తోంది. ఇది కొత్త డార్క్ వెబ్‌గా మారింది. క్రిమినల్స్ డార్క్ వెబ్ లింక్‌లతో పరస్పరం అనుసంధానం చేసుకుంటున్నారు. దీంతో అధికారులు వారిని ట్రాక్ చేయలేక పోతున్నారని కేంద్రం తమ అఫిడవిట్‌లో ఆరోపించింది. ఇక, హింసాత్మక, తీవ్రవాదం, ఉగ్రవాద సంస్థలకు సంబంధించిన కంటెంట్‌ను ప్రచారం చేయడానికి టెలిగ్రామ్ గ్రూపులు, ఛానెళ్లను ఉపయోగిస్తున్నారని కేంద్రం ఆందోళన వ్యక్తం చేసింది.

# ఆధార్ కార్డు ఐడెంటిటీకి మాత్రమే పరిమితం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

విచారించింది. ఈ పిటిషన్ పై కేంద్ర ప్రభుత్వం, అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు నోటీసులు జారీ చేసింది. ఆధార్‌ను ఐడెంటిటీ ప్రూఫ్ గా మాత్రమే వాడాలని పౌరసత్వం, నివాసం, అడ్రస్, పుట్టిన తేదీకి సంబంధించిన రుజువుగా వినియోగించకుండా కేంద్ర, రాష్ట్ర, ఎన్నికల సంఘాలకు ఆదేశాలు జారీ చేయాలని పిటిషన్‌లో కోరారు పిటిషనర్ అశ్విని కుమార్ ఉపాధ్యాయ్. ఓటరు నమోదుకు బర్త్ డేట్, రెసిడెంట్ ప్రూఫ్ లకు ఆధార్ కార్డును వినియోగిస్తున్నారని, ఇది ఆధార చట్టానికి విరుద్ధమని పిటిషనర్ వాదించారు. ఆధార్ చట్టం, 2016లోని సెక్షన్ 9 'ఆధార్ పౌరసత్వానికి లేదా రెసిడెంట్ కు ప్రూఫ్ కాదని స్పష్టంగా తెలిపింది ఉడాయ్. అయినప్పటికీ, ఆధార్‌ను స్కూల్ అడ్మిషన్లు,ప్రాపర్టీ కొనుగోలు, బర్త్ ప్రూఫ్ రేషన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ పొందడం కోసం వయస్సు, పౌరసత్వం, నివాస ధృవీకరణ పత్రంగా ఉపయోగించడమే కాకుండా, కొత్త ఓటరు నమోదుకు, పుట్టిన తేదీకి, నివాస ధృవీకరణ పత్రంగా కూడా వాడుతున్నారు. ఈ విధంగా, చొరబాటుదారులు, అక్రమ వలసదారులు ఆధార్‌ను ఉపయోగించి వివిధ డాక్యుమెంట్లను పొందుతున్నారని పిటిషన్‌లో కోర్టుకు తెలిపారు. ఎన్నికల ప్రక్రియలలో ధృవీకరణ వ్యవస్థను సమగ్రంగా ప్రక్షాళన చేయాలని, సంస్కరణలను పర్యవేక్షించేందుకు విశ్రాంత సుప్రీంకోర్టు న్యాయమూర్తితో పాటు సైబర్ సెక్యూరిటీ, ఫోరెన్సిక్ నిపుణులతో కూడిన ఉన్నత స్థాయి పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేయాలని పిటిషన్‌లో కోరారు.

# హైదరాబాద్‌లో జనసేన కార్యాలయం

(మొదటి పేజీ తరువాయి)

తెలుస్తోంది. ఈ కార్యక్రమానికి హాజరు కావాలని ఇప్పటికే రాష్ట్రంలోని జనసైనికులు, వీరమహిళలు, నాయకులకు ఆహ్వానం అందినట్లు తెలుస్తోంది. పార్టీ నూతన కార్యాలయం ప్రారంభోత్సవానికి భారీగా జనసైనికులు తరలి వస్తారని నేతలు అంచనా వేస్తున్నారు. తెలంగాణ రాజకీయాల్లో జనసేన కార్యకలాపాలకు ఈ నూతన కార్యాలయం కేంద్రంగా మారనుందనే ప్రచారం సాగుతోంది. ఈ కొత్త కార్యాలయం ఏర్పాటు తర్వాత.. రాష్ట్రంలో పార్టీ బలోపేతం, సంస్థాగత నిర్మాణం, చేరికలపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఫోకస్ చేస్తారని తెలుస్తోంది.

# ఆర్టీసీ ఉద్యోగులకు శుభవార్త

(మొదటి పేజీ తరువాయి)

పొన్నం మాట్లాడుతూ.. నాగర్ కర్నూల్, పెద్దపల్లి బస్ డిపో పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. వేములవాడ, కథలాపూర్ బస్ స్టేషన్లకు త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. హుజూర్‌నగర్, కోదాడ, నాగర్‌కర్నూల్ బస్ స్టేషన్లకు కూడా మంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ములుగు బస్ స్టేషన్ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. మహాలక్ష్మి పథకంపై ప్రత్యేక అధ్యయనం చేయాలని సూచించారు. మహిళా సంఘాలకు చెందిన 553 బస్సుల పనితీరుపై మంత్రి నివేదిక కోరారు. రాష్ట్రంలో 1,050 ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణపై సమగ్ర నివేదిక అందించా లని ఆదేశించారు. ఆర్టీసీ వద్ద 10,173 బస్సులు.. 38,128 మంది ఉద్యోగులు ఉన్నారని, రోజుకు 61 లక్షల మంది ప్రయాణికులు టీజీఎస్ఆర్టీసీ సేవలు పొందుతున్నట్లు తెలిపారు. పెండింగ్ కారుణ్య నియామకాలను వెంటనే పూర్తి చేయాలని అధికారులను పొన్నం ఆదేశించారు. తొలగించిన ఉద్యోగుల్లో 244 మందికి ఇప్పటికే విధుల్లోకి అవకాశం ఇచ్చినట్లు తెలిపారు. ఉద్యోగి శంకర్ కుటుంబానికి రూ.1 కోటి చెక్కును ఆర్టీసీ అందజేయనున్నట్లు తెలిపారు. శంకర్ కుటుం బంలో ఒకరికి ఉద్యోగంతో పాటు, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసినట్లు చెప్పారు. దక్షిణ భారత రవాణా శాఖ మంత్రులతో త్వరలో ప్రత్యేక సమావేశం జరగనుందని మంత్రి పొన్నం పేర్కొన్నారు.

# పవన్ కళ్యాణ్‌పై ఎందుకు కేసు పెట్టలేదు

**కరీంనగర్,జూన్ 18:** ప్రాంతీయవాదాన్ని వేర్పాటువాదంతో పోల్చిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు కేసు పెట్టలేదని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కవిత ప్రశ్నించారు. కేసు పెట్టడం చేతగాని ప్రభుత్వం తెలంగాణలో ఉందని విమర్శించారు. కరీంనగర్‌లో తెలంగాణ రక్షణ సేన జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్టీ రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె మాట్లాడారు. తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, ఈ విషయాన్ని ప్రాధాన్యత లేని అంశంగా భావిస్తోందన్నారు. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక పలువురు నేతలు తెలంగాణ భావజాలంపై దాడి చేస్తున్నారని ఆరోపించారు. ఉద్యమానికి అండగా నిలిచిన కరీంనగర్‌లో తెలంగాణ తల్లి విగ్రహం లేకపోవడం ప్రజల త్యాగాలను అవమాన పరిచినట్లేనని కవిత అన్నారు. ఇకపోతే మాజీమంత్రి కేటీఆర్‌పై కల్వకుంట్ల కవిత షాకింగ్ కామెంట్స్ చేశారు. కేటీఆర్ సిరిసిల్లాకు వీకెండ్‌లో వచ్చి వెళ్లిపోతారని ఎద్దేవా చేశారు. సిరిసిల్లలో కవిత పర్యటించి. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ సర్కార్ రైతన్నల నడ్డి విరిస్తే కేటీఆర్ ఎందుకు మాట్లాడట్లేదని ప్రశ్నించారు. సిరిసిల్లలో సెస్ ఆగమాగం అయితే కేటీఆర్ ఎందుకు పట్టించుకోలేదని నిలదీశారు. రైతు డిస్కంలపై ఇప్పటి వరకు కేటీఆర్ ఎందుకు నోరెత్తలేదని కవిత ప్రశ్నల వర్షం కురిపించారు. రైతు డిస్కం కావాలో, వద్దో ఆయన ఎందుకు చెప్పలేదని నిలదీశారు. నేరెళ్లలో అక్రమ ఇసుక సంపాదన కోసం దళితులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారని ధ్వజమెత్తారు. నేరెళ్ల బాధితులకు ఇప్పటి వరకు ఎలాంటి న్యాయం జరగలేదని చెప్పుకొచ్చారు. నేరెళ్ల ఇసుక బాధితుల తరపున కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. కార్పొరేటర్‌గా వచ్చి.. నేరెళ్ల బాధితుల ఓట్లతో బండి సంజయ్ కేంద్రమంత్రి అయ్యారని కవిత పేర్కొన్నారు.

# నెత్తురోడిన రాష్ట్ర రహదారులు

(మొదటి పేజీ తరువాయి)

కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. దేవరుప్పుల మండలంలో కిరాణా దుకాణం నిర్వహించే జాట్ రోహిత్, యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం బండ కొత్తపల్లికి చెందిన మధు.. టాటా ఏస్ మినీ ట్రక్కులో హైదరాబాద్ నుంచి కిరాణా సామగ్రి తీసుకొస్తుండగా.. తెల్లవారుజామున జనగామ జిల్లా లింగాలఘనపూర్ మండలం నెల్లుట్ల సమీపంలోకి రాగానే ట్రక్కు టైరు పంక్చర్ అయింది. అదే దారిలో వెళ్తున్న లారీని ఆపి జాకీ తీసుకున్నారు. లారీ క్లీనర్ రాజేందర్, ట్రక్కు డ్రైవర్ మధు, కిరాణా దుకాణ యజమాని రోహిత్.. పంక్చర్ అయిన టైరును మారుస్తున్న క్రమంలో వెనుక నుంచి మరో లారీ వేగంగా వచ్చి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా.. మరో ఇద్దరు జనగామ జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. మల్కాజిగిరి జిల్లా మేడ్చల్ పరిధిలోని తుర్కపల్లి-మురహరిపల్లి మధ్య ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కరీంనగర్ నుంచి హైదరాబాద్ వైపు వస్తున్న కారు అదుపుతప్పి డివైడర్‌పైకి దూసుకెళ్లింది. ఆ తర్వాత అతి వేగంతో ఎదురుగా వస్తున్న లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సమాచారం అందిన వెంటనే మేడ్చల్ పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని సహాయక చర్యలు ముమ్మరం చేశారు. కారులో నుంచి మృతదేహాలను వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతుల వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. ఈ ప్రమాదంతో హైవేపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి. దీంతో పోలీసులు ట్రాఫిక్‌ను క్లియర్ చేసేందుకు యత్నించారు. వికారాబాద్‌జిల్లా పరిగి మండలం చిగురాల్‌పల్లి వద్ద బైక్‌ను టిప్పర్ లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో మోమిన్‌కలాన్‌కు చెందిన జావీద్‌పాషా (30) అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదంపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్డుపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందగా.. మరో ముగ్గురు గాయపడ్డారు. హైదరాబాద్ నుంచి జగిత్యాల వైపు వెళ్తున్న కారు, డీసీఎం వ్యాన్ సిరిసిల్ల బైపాస్‌పై ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న అభిషేక్ అక్కడికక్కడే మృతిచెందాడు. మరో ముగ్గురు గాయపడ్డారు. కారులో ప్రయాణిస్తున్న వారిది జగిత్యాలగా తెలుస్తోంది. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. క్షతగాత్రులను చికిత్స

# అన్నం సేవా ఫౌండేషన్ ఆశ్రయితులలకు ఆధార్ నమోదు

-- గుర్తింపు, గౌరవప్రద జీవనానికి కొత్త ఆశలు




ఖమ్మం /, జూన్ 18/(పీపుల్స్ న్యూస్ )
నిరాశ్రయులు, అనాథలు మరియు మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తులకు ఆశ్రయం కల్పిస్తున్న అన్నం సేవా ఫౌండేషన్‌లో గురువారం నిర్వహించిన ప్రత్యేక ఆధార్ నమోదు శిబిరం ఆశ్రయితుల జీవితాల్లో కొత్త ఆశలను నింపింది. గుర్తింపు, సంక్షేమ సేవల ప్రాప్తి, అలాగే కొందరికి కుటుంబాల తో పునరేకీకరణకు ఈ కార్యక్రమం దోహదపడనుంది.తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా సంస్థ సభ్య కార్యదర్శి శ్రీ పంచాక్షరి ఆదేశాలు, జిల్లా న్యాయ సేవా సంస్థ గౌరవ అధ్యక్షులు (ఇన్‌చార్జ్), జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ జి.వి. మహేష్ నాథ్ మార్గదర్శకత్వంలో జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి శ్రీమతి పి. దేవి మానస అన్నం సేవా ఫౌండేషన్‌ను సందర్శించి ఆశ్రయితులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించారు. ఆశ్రయితులలో చాలామందికి గుర్తింపు పత్రాలు లేకపోవడం వల్ల సంక్షేమ సేవలు, ఇతర ప్రయోజనాలు అందడంలో ఇబ్బందులు ఎదురవుతున్న విషయాన్ని గుర్తించిన జిల్లా న్యాయ సేవా సంస్థ, జిల్లా యంత్రాంగం మరియు సంబంధిత అధికారులతో సమన్వయం చేసి ఆశ్రమంలోనే ప్రత్యేక ఆధార్ నమోదు శిబిరం నిర్వహించేందుకు చర్యలు చేపట్టింది.జిల్లా కలెక్టరేట్ మరియు సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ప్రత్యేక శిబిరం నిర్వహణకు సహకరించారు. శిబిరంలో ఆశ్రయితుల బయోమెట్రిక్ వివరాలు నమోదు చేసి ఆధార్ నమోదు ప్రక్రియ చేపట్టారు.ఇప్పటికే గతంలో ఆధార్ పొందిన వారి వివరాలు గుర్తించబడితే వాటిని తిరిగి పొందేందుకు చర్యలు తీసుకోనున్నారు. అటువంటి వివరాలు లభించిన పక్షంలో వారి అసలు గుర్తింపును నిర్ధారించి కుటుంబ సభ్యులను గుర్తించే అవకాశం ఉంటుంది. కుటుంబ వివరాలు లభించిన వారికి పునరేకీకరణ దిశగా చర్యలు తీసుకునే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. వివరాలు లభించని వారికి కొత్త ఆధార్ కార్డులు జారీ చేయనున్నారు.ఏళ్ల తరబడి గుర్తింపు పత్రాలు లేకుండా, కుటుంబ సభ్యుల ఆచూకీ తెలియని పరిస్థితుల్లో జీవిస్తున్న పలువురు ఆశ్రయితులకు ఈ శ్రీఆధార్ నమోదు శిబిరం కొత్త ఆశాకిరణంగా మారింది. గుర్తింపు, సంక్షేమ సేవల ప్రాప్తి, కుటుంబాలతో తిరిగి కలిసే అవకాశాలకు ఈ కార్యక్రమం మార్గం సుగమం చేయనుంది.

## బాలానగర్‌లో అక్రమంగా తరలిస్తున్న గంజాయి ముఠా గుట్టురట్టు

-- 4 కిలోల గంజాయి, మొబైల్ ఫోన్లు, రెండు బైక్‌లు స్వాధీనం.

-- ఐదుగురు యువకులపై కేసు నమోదు.. ఒకరు పరారీలో.

బాలానగర్ జూన్ 19 ( పీపుల్స్ న్యూస్)
సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో బాలానగర్ లో మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఈ క్రమంలో బాలానగర్ పరిధిలోని నరసాపూర్ ఎక్స్‌రోడ్ వద్ద నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో గంజాయి విక్రయాలు, రవాణాకు పాల్పడుతున్న ముఠాను పోలీసులు పట్టుకున్నారు. ఈ దాడిలో నలుగురు యువకులను అదుపులోకి తీసుకోగా, మరో వ్యక్తి పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, నరసాపూర్ ఎక్స్‌రోడ్ ప్రాంతంలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న కొందరు వ్యక్తులను తనిఖీ చేయగా వారి వద్ద భారీ మొత్తంలో గంజాయి ఉన్నట్లు గుర్తించారు. వెంటనే వారిని అదుపులోకి తీసుకుని విచారించగా మాదకద్రవ్యాల రవాణా, విక్రయాలకు సంబంధించిన వివరాలు వెలుగులోకి వచ్చాయి. అరెస్టు అయిన వారిలో జింకా అంజి (24), బాలానగర్‌లోని ఓ ఎలక్ట్రికల్ తయారీ సంస్థలో కార్మికుడిగా పనిచేస్తుండగా, సమగతి లోకేష్ (19), మరియాల అక్షయ్ కుమార్ (19)లు సికింద్రాబాద్‌లోని డిగ్రీ కళాశాలలో బీబీఎస్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు. అలాగే ఇమాంశ్ సింగ్ అలియాస్ ఇమ్మాన్యుయేల్ అలియాస్ సోను (27) కొంపల్లిలోని అమెజాన్ లాజిస్టిక్స్‌లో కార్మికుడిగా పని చేస్తున్నాడు. ఈ ముఠాకు చెందిన కార్తీక్ రియో అనే వ్యక్తి ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. నిందితుల వద్ద నుంచి సుమారు 4 కిలోల గంజాయి, మొబైల్ ఫోన్లు, అలాగే రెండు మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వస్తువుల విలువ గణనీయంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. ప్రాథమిక విచారణలో గంజాయిని ఇతర ప్రాంతాల నుంచి తెప్పించి నగరంలోని యువతను లక్ష్యంగా చేసుకుని విక్రయిస్తున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ముఠాకు మరెవరికైనా సంబంధాలు ఉన్నాయా? గంజాయి సరఫరా ఎక్కడి నుంచి జరుగుతోంది? అనే కోణాల్లో పోలీసులు లోతుగా దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ ఘటనపై సంబంధిత చట్టాల కింద కేసు నమోదు చేసిన పోలీసులు, పరారీలో ఉన్న నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. మాదకద్రవ్యాల నిర్మూలన కోసం ప్రత్యేక నిఘా కొనసాగుతుందని, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పోలీసులు సూచించారు."నగరంలో మాదకద్రవ్యాల అక్రమ రవాణాను ఏ మాత్రం ఉపేక్షించబోమని, ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని" పోలీసులు హెచ్చరించారు

# భక్త రామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సు





ఖమ్మం/నేలకొండపల్లి/జూన్18/(పీపుల్స్ న్యూస్ )
నేలకొండపల్లి స్థానిక శ్రీకర గార్డెన్లో భక్త రామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించటం జరిగింది ఇట్టి కార్యక్రమంలో రైతులు 500 మంది పాల్గొన్నారు ఈ ప్రకార్యక్రమంలో సర్వీస్ సొసైటీ అధ్యక్షులు పచ్చ తిరుపతయ్య, ఈ కార్యక్రమానికి అధ్యక్ష వహించారు.తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల్ నాగేశ్వరావు సమావేశానికి హాజరై తెలంగాణలో పామాయిల్ సాగు విస్తీర్ణం పెంచాలని ఉద్యాన పంటలు వేసుకొని ఎక్కువ దిగుమతులు పండించాలని మన తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసుకుందామని మాట్లాడారు. మరియు జిల్లా వ్యవసాయ అధికారి డి పుల్లయ్య, మధు సుదన్ రావు, జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అధికారి బి సరిత,భాస్కర రావు, మిట్టపల్లి సతీష్,పని శ్రీ, అప్పారావు, అపర్ణ, మండల వ్యవసాయ అధికారి ఏ ఈ ఓ లు సర్వీస్ సొసైటీ కార్యదర్శి గల్లా వెంకటరమణ గుప్తా, ఎలమద్ది లెలిన్ సర్వీస్ సొసైటీ, వై స్ చైర్మన్ చిన్న గొర్ల లింగస్వామి, కోశాధికారి దండ రవీంద్ర బాబు,క్యాంపు చైర్మన్ చావా గణపతి రావు, వైస్ చైర్మన్ బెల్లంపల్లి శ్రీనివాసరావు, ఎల్లమద్ది కోడూరు వెంకటాచారి, మాజీ అధ్యక్షులు పొన్న గాని శ్రీనివాస్ రావు,మాజీ అధ్యక్షులు గేల్లా జగన్మోహన్ రావు, ఏటుకూరి వెంకట రామారావు,మచ్చ రఘుపతి వల్లం చెట్ల భాస్కర్ రావు, ఈసీ సభ్యులు భాస్కర్ఎ రెడ్డి ఏం పేరు షేక్ ఖాసీం సాహెబ్ రేలా నరసింహారెడ్డి నంచర్ల దేవి దేవర్శెట్టి లక్ష్మణరావు కొత్త వేణు ఎర్రసైదయ్య మందార వెంకటేశ్వర్లు, గరిని వెంకటేశ్వర్లు, ప్రసాద్ పెట్ట గోల, చిన్ని కృష్ణ,మానుకొండ దుర్గారావు,గోళ్ళ శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

## ఐదు లక్షలతో బస్టాండ్ నిర్మాణానికి భూమి పూజ



ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 18 (పీపుల్స్ న్యూస్)
లక్ష్మీదేవి పేట అంబేద్కర్ సెంటర్లో బస్టాండ్ నిర్మాణానికి విశ్రాంతి ఏజీఎం జాటోత్ హనుమంతు ముందుకు వచ్చారు 5 లక్షల వ్యయంతో బస్టాండ్ నిర్మాణానికి భూమి పూజ చేశారు పుట్టిన ఊరు ప్రజల సమస్యల పరిష్కారం కోసం సచ్చంతంగా ముందుకు వచ్చి హనుమంతు దంపతులు సర్పంచ్ వంశవతి అభినందించారు ఈ సందర్భంగా వారిని చాలువతో సన్మానించారు ఉపసర్పంచ్ తిరుపతి పంచాయతీ కార్యదర్శి నాగరాజు గ్రామస్తులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదాల్లో తెలంగాణ టాప్..

## కేంద్రం నివేదికలో షాకింగ్ నిజాలు..!



హైదరాబాద్:దేశంలోని ఇతర ప్రధాన రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో రోడ్డు ప్రమాదాలు ఆందోళనకర స్థాయిలో పెరుగుతున్నాయి. కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ విడుదల చేసిన తాజా గణాంకాలు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. 2023లో రాష్ట్రవ్యాప్తంగా 22,903 రోడ్డు ప్రమాదాలు నమోదు కాగా, 2024 నాటికి ఆ సంఖ్య 25,986 కి చేరింది. కేవలం ఏడాది కాలంలోనే ప్రమాదాల సంఖ్య 13.5 శాతం పెరగడం గమనార్హం. ఇది జాతీయ సగటు వృద్ధిరేటు (1.5 శాతం) కంటే చాలా రెట్లు అధికంగా ఉండటం గమనార్హం.ఈ ప్రమాదాల కారణంగా సంభవిస్తున్న మరణాల సంఖ్య సైతం భారీగానే ఉంది. 2024లో రాష్ట్రంలో జరిగిన వివిధ ప్రమాదాల్లో సుమారు 7,900 మంది ప్రాణాలు కోల్పోయారు. మరణాల వృద్ధిరేటు (3.7 శాతం) దక్షిణ భారతదేశంలోని ఇతర రాష్ట్రాల్లో కంటే తెలంగాణలోనే అత్యధికంగా నమోదైంది. ఈ ప్రమాదాలకు ప్రధాన కారణంగా మితిమీరిన వేగాన్ని అధికారులు గుర్తించారు. ఒక్క అతివేగంవల్లే 7,500 కంటే ఎక్కువ ప్రమాదాలు జరగ్గా సుమారు 2,760 మంది మృత్యువాతపడ్డారు. వీటితోపాటు హిట్ అండ్ రన్ కేసులు, వాహనాలను వెనుక నుంచి లేదా పక్క నుంచి ఢీకొట్టడం వంటి ఘటనలు కూడా వేలాది మంది మరణాలకు కారణమవుతున్నాయి.అయితే, ప్రమాదాల సంఖ్య గణనీయంగా పెరగడంపై రవాణా శాఖ (ఆర్టీఏ) అధికారులు భిన్నమైన వాదన వినిపిస్తున్నారు. గతంలో నమోదుకాని చిన్నచిన్న ప్రమాదాలను కూడా ప్రస్తుతం రికార్డు చేస్తుండటం వల్లే గణాంకాలలో ఈ పెరుగుదల కనిపిస్తోందని వారు చెబుతున్నారు. రహదారి భద్రతను మెరుగుపరిచేందుకు ఇప్పటికే జిల్లాస్థాయి కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తద్వారా రోడ్ల ఇంజినీరింగ్ లోపాలను సరిదిద్దడం, నిబంధనల అమలును కట్టుదిట్టం చేయడం, ప్రమాద సమయాల్లో తక్షణ అత్యవసర స్పందన వంటి చర్యలు చేపడుతున్నట్లు అధికారులు వెల్లడించారు.

# దివ్యాంగుల సాధికారతే లక్ష్యం

-- హక్కులు, చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

-- మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి




బాలానగర్ జూన్ 19 ( పీపుల్స్ న్యూస్)
సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసా పేట సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని రాజు కాలనీలో ఘనంగా దివ్యాంగుల హక్కుల అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రభుత్వ పథకాలు, చట్టపరమైన హక్కులను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. బాలానగర్ డివిజన్ పరిధిలోని రాజు కాలనీ గాంధీ విగ్రహం వద్ద కమ్యూనిటీ హాల్‌లో జీఎల్ఆర్ఏ సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగుల హక్కులు, చట్టాలు, సంక్షేమ పథకాలు మరియు వారి అధికారాలపై విస్తృత అవగాహన కల్పించే సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి హాజరై దివ్యాంగుల సంక్షేమం, సాధికారతపై కీలక సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులు సమాజంలో సమాన హక్కులు కలిగిన పౌరులని, వారికి రాజ్యాంగం కల్పించిన హక్కులు, రిజర్వేషన్లు, సంక్షేమ పథకాలపై పూర్తి అవగాహన ఉండాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దివ్యాంగుల అభివృద్ధి కోసం అమలు చేస్తున్న పలు సంక్షేమ కార్యక్రమాలు, ఆర్థిక సహాయ పథకాలు, ఉపాధి అవకాశాల ను సద్వినియోగం చేసుకుని జీవితంలో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. దివ్యాంగులు విద్య, ఉపాధి, స్వయం ఉపాధి రంగాల్లో రాణించే సామర్థ్యం కలిగి ఉన్నారని, తమ ప్రతిభను నిరూపించుకునేందుకు చట్టాలపై అవగాహనతో పాటు ఆత్మవిశ్వాసం కూడా అవసరమని ఆయన అన్నారు. తమ హక్కుల పరిరక్షణ కోసం చట్టబద్ధమైన మార్గాలను తెలుసుకుని వాటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ దివ్యాంగులను కేవలం సానుభూతితో చూడకుండా, గౌరవభావంతో ఆదరించాలని, వారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు. దివ్యాంగుల అభివృద్ధి అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా సమాజం మొత్తానికి చెందిన బాధ్యత అని పేర్కొన్నారు. సదస్సులో దివ్యాంగుల హక్కులు, వికలాంగుల హక్కుల చట్టం--2016, విద్యా మరియు ఉద్యోగ రిజర్వేషన్లు, ప్రభుత్వ పథకాల అమలు విధానం, సామాజిక భద్రతా పథకాలపై నిపుణులు వివరణాత్మకంగా అవగాహన కల్పించారు. పాల్గొన్న దివ్యాంగులు తమ సమస్యలు, సందేహాలను వ్యక్తపరచగా వాటిపై ప్రతినిధులు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ స్థానిక నాయకులు మహమ్మద్ ఖాజా, దేవులపల్లి కృష్ణమూర్తి, వెంకటేష్ గౌడ్, నర్రా దేవేందర్ రెడ్డి, రంగంపేట శ్రీనివాస్ ముదిరాజ్, ప్రేమ్ కుమార్, చింతల జ్యోతి, సందీప్ (సోషల్ వర్కర్), మఘులత, ఎన్.పీ.ఆర్.డీ సంస్థ అధ్యక్షులు వెంకట్, సంస్థ ప్రతినిధులు, జీపీ సబితా రాణి, కో-ఆర్డినేటర్ ఆర్. సతీష్, అసిస్టెంట్ ఉమా, మల్లేష్, కమ్యూనిటీ వాలంటీర్లు, దివ్యాంగుల సంఘాల నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో దివ్యాంగులు పాల్గొన్నారు. ఈకార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన జీఎల్ఆర్ఏ సంస్థ ప్రతినిధులు, వాలంటీర్లు మరియు నిర్వాహకులను ఆవుల రవీందర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. దివ్యాంగుల హక్కుల పరిరక్షణ, సాధికారత కోసం ఇలాంటి అవగాహన కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాలని ఆయన ఆకాంక్షించారు.' 'దివ్యాంగులు సమాజానికి భారం కాదు... అపారమైన ప్రతిభ కలిగిన శక్తి. వారికి అవకాశాలు, ప్రోత్సాహం కల్పిస్తే ప్రతి రంగంలోనూ అద్భుతాలు సృష్టించగలరని రవీందర్ రెడ్డి పేర్కొన్నారు.

# ఏడు రకాల సన్నవరికే బోనస్



**హైదరాబాద్, జూన్ 18 (జోర్దార్ ప్రతినిధి):** తెలంగాణ రైతులకు ప్రయోజనం చేకూరే కీలక నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో ప్రభుత్వం ఎంపిక చేసిన ఏడు రకాల సన్నవరి వంగడాలకు మాత్రమే బోనస్ వర్తిస్తుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు.మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉన్న, ఎగుమతులకు అనుకూలమైన వరివంగడాల సాగును ప్రోత్సహించడమే ఈ నిర్ణయం ఉద్దేశమని మంత్రి తెలిపారు. నాణ్యమైన విత్తనాలతో సాగు చేస్తే రైతులు మెరుగైన దిగుబడితో పాటు బోనస్ ప్రయోజనం పొందగలరని పేర్కొన్నారు.సాంబ మసూరి,తెలంగాణ సోనా,హెచ్‌ఎంటీ సోనా,జై శ్రీరాం,కుమరం సన్నాలు,డబ్ల్యూజీఎల్-44, కేఎస్‌ఎం-7715 రకాలకు మాత్రమే బోనస్ ఉంటుందని వివరించారు.విత్తనాల కొనుగోలు వివరాలను నమోదు చేసి పారదర్శకత పాటించాలని సూచించారు.ప్రభుత్వం ప్రకటించిన ఈ ఏడు రకాల వరిని సాగు చేసిన రైతులకే బోనస్ వర్తిస్తుందని అధికారులు స్పష్టం చేశారు. ఇతర పంటల విత్తనాలపై సబ్సిడీ అంశాన్ని కూడా ప్రభుత్వం పరిశీలిస్తోందని మంత్రి తెలిపారు.

# ఏటీఎంలలో నగదు కొరత.. ప్రజలు అవస్థలు




**కరీంనగర్, జూన్ 18:** తెలంగాణలోని పలు ప్రాంతాలతో పాటు సమీకృత కరీంనగర్ జిల్లాలో ఏటీఎంలలో నగదు కొరత తీవ్రంగా కనిపిస్తోంది. ఖాతాల్లో డబ్బు ఉన్నప్పటికీ ఏటీఎంలలో నగదు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు విత్తనాలు, ఎరువుల కొనుగోలుకు నగదు అవసరం కాగా, ఏటీఎంలలో డబ్బు లేకపోవడం వల్ల వారి పనులు ఆలస్యమవుతున్నాయి. పెన్షనర్లు, చిన్న వ్యాపారులు, రోజువారీ కూలీలు కూడా ఈ సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఒక ఏటీఎంలో నగదు లేక మరో ఏటీఎంకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొనడంతో ప్రజలు సమయం, డబ్బు వృథా చేసుకుంటున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలు, వృద్ధులు, మహిళలు ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారు.ఏటీఎంలలో సరిపడా నగదు అందుబాటులో ఉంచేందుకు బ్యాంకు అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట కార్మికుల ధర్నా

**జోర్దార్ ప్రతినిధి, వేములవాడ। జూన్ 18**

వేములవాడలో గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కార్మికులు గురువారం భారీ స్థాయిలో ఆందోళన చేపట్టారు. స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ క్యాంపు కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి తమ డిమాండ్లపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని నినాదాలతో నిరసన వ్యక్తం చేశారు.కార్మికుల ప్రధాన డిమాండ్లలో రెండో వేతన సవరణ కమిషన్ అమలు, జీవో నంబర్ 51 సవరణ, బహుళ ప్రయోజన కార్మిక విధానం రద్దు, కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలుగా నిర్ణయించడం ఉన్నాయి. అదేవిధంగా విధుల్లో మరణించిన కార్మికుల కుటుంబాలకు తక్షణ పరిహారం అందించడంతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగావకాశం కల్పించాలని వారు డిమాండ్ చేశారు.ధర్నా సందర్భంగా కార్మిక నాయకులు మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా సమస్యలు పెండింగ్‌లో ఉన్నప్పటికీ ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. కేవలం హామీలతో కాకుండా స్పష్టమైన నిర్ణయాలు తీసుకుని కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ధర్నా అనంతరం ఎమ్మెల్యే కార్యాలయానికి వినతిపత్రం అందజేసిన కార్మికులు తమ హక్కుల సాధన కోసం పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని న్యాయం చేయాలని స్థానిక ప్రజలు కూడా కోరుతున్నారు.

# ప్రైవేట్ విద్యా సంస్థలో ఫీజుల దోపిడీని అరికట్టాలి


**హైదరాబాద్ జోర్దార్ ప్రతినిధి**


ప్రయివేటు విద్యాసంస్థలు, స్కూల్స్ యాజమాన్యాలు విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్న దోపిడీని అరికట్టాలని తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామిడి సతీష్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం వారు మాట్లాడుతూ రాష్ట్ర,ఆయా జిల్లాలలో ప్రైవేటు విద్యా సంస్థల ఆగడాలను అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. ఆయా ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలు పట్టించుకోకుండా ఇష్టానుసారంగా విద్య సంస్థల ను నిర్వహిస్తున్న అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అధికారులు విద్యాసంస్థల యాజమాన్యం కుమ్మక్కై ప్రైవేట్ విద్యా సంస్థల పైన తనిఖీలు,దాడులు చేయడం లేదని ఆరోపించారు.ప్రైవేట్ స్కూళ్లలో పాఠ్యపుస్తకాలు టై, బెల్టులు, డ్రెస్సులు విచ్చలవిడిగా అమ్ముతూ వివిధ రకాల ఫీజుల పేరు తోటి విద్యార్థులను,తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని అన్నారు ఈ స్కూల్స్ యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలను పట్టించుకోకుండా రాష్ట్ర ప్రభుత్వ సిలబస్ ను అమలు చేయడం లేదన్నారు . ప్రైవేట్ పాఠశాలల్లో సొంత సిరీస్ పాఠ్యపుస్తకాలను ముద్రించి, ఆ పాఠ్యపుస్తకాలు ఎక్కడ కూడా దొరకకుండా చేసి అధిక ధరలకు అమ్ముతూ వేల రూపాయలు దోచుకుంటున్నారన్నారు. విద్యను వ్యాపారంగా మార్చేసి అధిక ఫీజులను వసూలు చేస్తున్నారని స్కూళ్లకు సరైన గ్రౌండ్,సరైన మూత్రశాలు, మరుగుదొడ్లు లేక విద్యార్థుల అవస్థలు పడుతున్న విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడంలేదని అన్నారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు బుక్ స్టాల్ షాప్ ల తోటి కుమ్మక్కై పర్సంటేజ్ లతో పుస్తకాలు అమ్ముతున్నారన్నారు. అక్రమ పుస్తకాల అమ్మకాలను నిలిపివేయాలని కోరారు

# ములుగు జిల్లా చరిత్రలోనే ఐటీ కంపెనీ మంత్రి సీతక్క చేతుల మీదుగా ప్రారంభం...

- ఇన్ఫోటెక్ దిశగా మన ములుగు
- గిరిజన, మన్యం ప్రాంతలో ఐటీ వెలుగులు
- ఐటీ కి తోడ్పాటు అందించనున్న శ్రీయ ఇన్ఫోటెక్














**ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 18(పీపుల్స్ న్యూస్)**

ములుగు జిల్లాలో ప్ర ప్రథమశీగా ఫౌండర్, మేనేజింగ్ డైరెక్టర్ సాయికుమార్ బానకుర్తి, కో ఫౌండర్ అండ్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ రవికుమార్, ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీయ ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్, ఎందరో నిరుద్యోగులకు ఎస్ ఏపీ టెక్నికల్ హెడ్ శ్రీనివాస్, మేనేజర్ మణిదీప్,టాస్క్ ట్రైనర్మురళి, స్కిల్స్ కలిగిన అనుభవజ్ఞులైన వారిచేఏర్పాటు చేసినశ్రియా ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ములుగు జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావుతో కలిసి ప్రారంబిశీచిన మంత్రి సీతక్క... అనంతరం మాట్లాడుతూ, ప్రప్రథమంగా మారుమూల అటవీ జిల్లా అయిన ములుగులో అవకాశం కల్పించిన కంపెనీ వారికి కృతజ్ఞతలు తెలుపుతూ నిరుద్యోగులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని యువత స్కిల్స్ నేర్చుకొని ఇంకొకరికి స్ఫూర్తిదాయకంగా నిలవాలని. కంపెనీ వారికి ఏ విధమైన సహాయం చేయడానికి అయినా మా ప్రభుత్వం సిద్ధంగా ఉందని, త్వరలో ఖాళీ అవుతున్న పాత కలెక్టరేట్ భవన్లో శ్రీయ ఇన్ఫో టెక్ కంపెనీ కి అవకాశం ఇస్తామని తెలిపిన మంత్రి సీతక్క..కో ఫౌండర్ అండ్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ రవికుమార్ రంగారి మాట్లాడుతూ మా కంపెనీ తెలంగాణ రాష్ట్ర రాజధాని లోని ప్రధాన శ్రీయ ఇన్ఫోటెక్ కార్యాలయంలో గత ఆరు సంవత్సరముల నుండి నిరుద్యోగులకు ఎందరికో అవసరం ఉన్నవారికి ట్రైనింగ్ ఇప్పించి ఉద్యోగాలు ఇచ్చి ప్రోత్సహించామని తెలిపారు, విద్యార్థులకు ఉపాధ్యాయులకు ఎంతో అవసరమైన ఈ టెక్నాలజీ ఆప్ మా దగ్గర ఉందని వినియోగించుకోవాలని కోరారు, అనంతరం ఎస్ఏపీ స్కిల్స్ ట్రైనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ములుగు జిల్లా నుండి మన రాజధాని హైదరాబాద్ నగరానికి ఎంతో ఖర్చు పెట్టుకుని స్కిల్స్ నేర్చుకుని ఉద్యోగం చేయడానికి వెళుతున్న యువతకు మా సందేశం, విజ్ఞప్తి ఏంటంటే మీ లోకల్ జిల్లాలోనే తక్కువ ఖర్చుతో మీకు స్కిల్స్ నేర్పించి మీ అనుభవానికి సరి అయిన, తగిన వేతనం చెల్లించి మీకు సాధ్యమైనంత వరకు మేము ఉన్నత ఉద్యోగానికి అవకాశాలు కల్పిస్తామని సంబంధిత ప్రతి నిరుద్యోగి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

**-- సీపీఐ కూకట్ పల్లి మండల కార్యదర్శి జి. కృష్ణ**

**బాలానగర్ జూన్ 19 ( పీపుల్స్ న్యూస్)**

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసా పేట సర్కిల్ కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలి సీపీఐ బృందం పరిశీలించింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి పరచాలని సీపీఐ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మూసాపేట్ డివిజన్ పరిధిలోని జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించిన సీపీఐ బృందం పరిశీలించింది. కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను వెంటనే ఏర్పాటు చేయాలని సీపీఐ కూకట్ పల్లి మండల కార్యదర్శి జి. కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సీపీఐ నాయకుల బృందం మూసాపేట్ డివిజన్ పరిధిలో జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించింది. ఈ మేరకు పాఠశాలలోని వివిధ సమస్యలను ఉపాధ్యాయులు, విద్యార్థులను అడిగి తెలుసుకున్న సీపీఐ నాయకులు, ప్రస్తుతం విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సరైన తరగతి గదులు లేకపోవడం, కొన్ని ప్రాథమిక వసతులు కొరవడటం, మధ్యాహ్న భోజన నిర్వహణలో మెరుగుదల అవసరం ఉందని గుర్తించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జి. కృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం ద్వారా పేద మరియు మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తు అందించవచ్చన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని అనేక ప్రభుత్వ పాఠశాలల్లో తగిన మౌలిక సదుపాయాలు లేకపోవడం, విద్యార్థులకు యూనిఫారాలు సకాలంలో అందకపోవడం వంటి సమస్యలు కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.పాఠశాలల్లో అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టడంతో పాటు, తాగునీరు, మరుగుదొడ్లు, ఫర్నిచర్, ఆట స్థలాలు, విద్యా సామగ్రి వంటి సదుపాయాలను మెరుగుపరచాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక రూపొందించి, విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా అన్ని వసతులు కల్పిస్తేనే ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ప్రజల విశ్వాసం మరింత పెరుగుతుందని సీపీఐ నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సీపీఐ కూకట్ పల్లి మండల కార్యదర్శి జి. కృష్ణతో పాటు కె. మనోహర్, చారి, రంగన్న, రాములు పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం తమ పోరాటం కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు.



# కష్టకాలంలో పని చేసిన ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టుకుంటా

**నాగర్ కర్నూల్ :** పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్ ( దీ=హ ) పార్టీ కోసం, రేపటి గెలుపు కోసం కొట్లాడే కార్యకర్తను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటానని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి ( )అన్నారు. ఇంటికి పునాది ఎంత ముఖ్యమో పార్టీకి కార్యకర్తలు అంతే ముఖ్యమని పేర్కొన్నారు.నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని తీగల వెంకటస్వామి కన్వెన్షన్‌లో బీఆర్ఎస్ నియోజకవర్గ పార్టీ కార్యకర్తల సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉన్నప్పుడు పార్టీలోకి వచ్చి అన్ని అనుభవించి అధికారం పోయాక కడుపు మీద తన్ని పోయే నాయకులు అవసరం లేదని వెల్లడించారు. కావాల్సింది . పార్టీ గెలుపు కోసం కష్టపడే ప్రతి కార్యకర్తను గుర్తించి వారిని అక్కున చేర్చుకోవడమే తన లక్ష్యమని అన్నారు.వలస లీడర్స్ వల్లే పార్టీకి నష్టం జరిగిందని పేర్కొన్నారు. గ్రూపులు కట్టే వారిపై చర్యలు




తీసుకుంటామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ ని అధికారంలోకి తెచ్చుకుందాం. బాపు కేసీఆర్ ( ఖజ= ) ను మరొకసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇష్టమున్నట్లు మాట్లాడుతున్నాడని ఆరోపించారు. బీఆర్ఎస్ దిమ్మెలను కూల్చడం చంద్రబాబు వల్లే కాలేదు. ఇంకా నీ వల్ల ఏమవుతుందని అన్నారు. బీఆర్ఎస్ దిమ్మనే ఢిల్లీని గజాగజా విషయాన్ని గుర్తుకు తెచ్చుకోవాలని సూచించారు.అబద్దాల హామీలతో అధికారంలోకి వచ్చి మొండి చేయి చూపిన కాంగ్రెస్‌కు ప్రజలు తగ్గిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ సమ్మేళనంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, పార్టీ జనరల్ సెక్రటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ,రాష్ట్ర కార్యదర్శి బైకని శ్రీనివాస్ యాదవ్, జిల్లా ఇన్‌చార్జి మెట్టు శ్రీనివాస్ , నాగర్ ం ఇన్‌చార్జి జహంగీర్ తదితరులు హాజరయ్యారు.

# విస్తృత స్థాయిలో, బాధ్యతాయుతంగా మొక్కలు నాటాలి

- ములుగులో అటవీ సిబ్బందికి నూతన సదుపాయాలు.
- జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.












**ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 18( పీపుల్స్ న్యూస్)**
రాష్ట్రంలో పచ్చదనం పెంపు, పర్యావరణ పరిరక్షణ, అటవీ సంపద అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ చేపట్టిన వన మహోత్సవం--2026 కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గురువారం రంగారెడ్డి జిల్లా గుర్రంగూడ ఎకో పార్క్‌లో మొక్క నాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం రూ.35.50 కోట్ల విలువైన అటవీ, పర్యావరణ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా గుర్రంగూడ రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో రూ.17.84 కోట్ల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించారు. అదేవిధంగా ములుగు సహా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో రూ.17.66 కోట్ల విలువైన అర్బన్ పార్కులు, ఎకో పార్కులు, వన్యప్రాణి సంరక్షణ, జూ ఆధునీకరణ, నివాస భవనాలు, పర్యావరణ మౌలిక వసతుల అభివృద్ధి పనులను వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ క్రమంలో ములుగు జిల్లా జాకరం కేంద్రంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ క్వార్టర్స్‌తో పాటు అటవీ శాఖ ఫ్రంట్‌లైన్ సిబ్బందికి నూతన మౌలిక వసతులను ముఖ్యమంత్రి వర్చువల్ విధానంలో ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, డి ఎఫ్ ఓ వికాస్ మీనాలతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ, జిల్లాలో ఈ ఏడాది 12 లక్షల మొక్కలు నాటే లక్ష్యాన్ని నిర్ణయించామని, అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ఈ లక్ష్యాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. విస్తృత స్థాయిలో, బాధ్యతాయుతంగా మొక్కల నాటకం చేపట్టాలని సూచించారు. అన్ని శాఖలు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అవుతాయని, ప్రభుత్వ శాఖలతో పాటు ప్రజలు కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా అటవీ అధికారి వికాస్ మీనా మాట్లాడుతూ, జిల్లాలో వన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు శాఖల వారీగా కార్యాచరణ సిద్ధం చేశామని తెలిపారు. నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా విస్తృత స్థాయిలో మొక్కల నాటకం చేపట్టడంతో పాటు, నాటిన ప్రతి మొక్క సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటి పెంపకం, పరిరక్షణ కూడా సమానంగా ముఖ్యమని, అన్ని శాఖల సమన్వయంతో జిల్లాను మరింత పచ్చదనంతో తీర్చిదిద్దేందుకు అటవీ శాఖ కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జాకారం సర్పంచ్ సర్పంచ్ సమత, అటవీ శాఖ అధికారులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఏడేళ్ల ఎదురుచూపులకు ఫుల్‌స్టాప్ - అందుబాటులోకి 'జహీరాబాద్ త్రివేణి వనం'




**హైదరాబాద్:** కాంక్రీటు అడవులుగా మారుతున్న పట్టణాల్లో పచ్చదనం క్రమంగా కనుమరుగవ్తోంది. స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణం కరవవుతున్న తరుణంలో దినదినాభివృద్ధి చెందుతున్న జహీరాబాద్ వాసులకు సరికొత్త ఆహ్లాదం అందుబాటులోకి రానుంది. పట్టణ ప్రజలు ఏడేళ్లుగా ఎంతో ఆశగా ఎదురుచూస్తున్న 'త్రివేణి వనం ఫారెస్ట్ ఈకో పార్కు' ఎట్టకేలకు ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. (గురువారం) సీఎం రేవంత్ రెడ్డి సాయంత్రం వర్చువల్‌గా త్రివేణి వనం పార్కును ప్రారంభించనున్నారు. జహీరాబాద్ పట్టణ శివారులో, హైదరాబాద్–ముంబయి జాతీయ రహదారి పక్కన, మహీంద్రా కర్మాగారానికి సమీపంలో 200 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో ఈ 'అర్బన్ ఫారెస్ట్ పార్కు'ను నిర్మించారు. ఏడేళ్ల క్రితం సుమారు రూ. 4 కోట్ల అంచనా వ్యయంతో ఈ పార్క్? నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. అటవీ ప్రాంతాన్ని కాపాడుతూనే, పట్టణ ప్రజలకు ప్రశాంతతను పంచేందుకు చేపట్టిన ఈ పార్కు పనులు ఎట్టకేలకు పూర్తయ్యాయి. ఈ వారంలోనే సందర్శకులకు స్వాగతం పలికేందుకు 'త్రివేణి వనం' సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. హరిత నిధి పథకంలో రూ. 55 లక్షలతో పార్కును సకల సౌకర్యాలతో తీర్చిదిద్దార. వనం పార్కులో ఏమేమి ఉన్నాయంటే : పిల్లల నుంచి పెద్దల వరకు అందర్నీ ఆకట్టుకునేలా ప్రధాన ముఖద్వారం, అటవీ మధ్యలో గజెబో, వాచ్ టవర్ల నిర్మాణం పూర్తి చేశారు. సందర్శకులు సేద తీరేందుకు నాలుగు రచ్చబండలు, అటవీ జంతువుల దాహం తీర్చడంతో పాటు ప్రజల అవసరాల కోసం సోలార్‌తో నడిచే బోరు బావులను తవ్వించారు. ఉదయం, సాయంత్రం వేళల్లో నడిచేందుకు 5 కిలోమీటర్ల మేర వాకింగ్ ట్రాక్ (కాలినడక మార్గం) సిద్ధం చేశారు. యోగా ఏకకాలంలో 50 నుంచి 80 మంది ప్రశాంతంగా ధ్యానం చేసుకునేలా రెండు విశాలమైన యోగా షెడ్లు, చిన్నారులను ఆకట్టుకునేలా ప్రత్యేకంగా 'చిల్డ్రన్స్ ప్లే ఏరియా', వీటితో పాటు వాష్‌రూమ్స్, సెక్యూరిటీ గది నిర్మాణ పనులు పూర్తయ్యాయి. జహీరాబాద్ పట్టణంలో అటవీ శాఖ ద్వారా ఫారెస్ ఎకో పార్కు త్రివేణి వనాన్ని సాయంత్రం 4 గంటలకు వర్చువల్ ఇనాగరేషన్ సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. ఇందులో ధ్యాన మందిరం, చిన్న పిల్లల ఆటస్థలం, సెక్యూరిటీ రూం, టాయిలెట్స్, యోగా షెడ్, వాచ్ టవర్, గజెజో కట్టడం జరిగింది – శ్యాంసుందర్ రావు, అటవీ క్షేత్రాధికారి జహీరాబాదఏడేళ్ల తర్వాత పార్క్ నిర్మాణ పనులు పూర్తవడంతో అధికారులు ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. గత పక్షం రోజులుగా అధికారులు పార్కులో అవసరమైన ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. అధికారిక ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర అటవీ శాఖ మంత్రి సీతక్క, జిల్లాకు చెందిన మంత్రి దామోదర రాజనర్సింహ, ఎంపీ సురేష్ షెట్కార్, ఎమ్మెల్యే మాణిక్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. త్రివేణి వనం పార్కు జహీరాబాద్ వాసులకు, పరిసర గ్రామ ప్రజలకు చాలా ఆహ్లాదకరంగా ఉంటుంది. జహీరాబాద్ చుట్టుపక్కల చాలా ఇండస్ట్రీస్ ఉన్నాయి. ఈ సౌకర్యవంతంగా ఉంటుంది. దీనికోసం ప్రజలు ఎంతగానో ఎదురు చూస్తున్నారు

## హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో వర్షం - ట్రాఫిక్‌కు అంతరాయం



**హైదరాబాద్:** నగరంలో పలు ప్రాంతాల్లో గురువారం రాత్రి వర్షం మరోసారి దంచికొట్టింది. గ్రేటర్ పరిధిలోని ఖైరతాబాద్, నాంపల్లి, అబిడ్స్, కోఠి, బషీర్‌బాగ్, నారాయణగూడ, హిమాయత్ నగర్, అఫ్జల్ గంజ్, ఏంజె మార్కెట్, లక్డీకాపూల్ తదితర ప్రాంతాల్లో వర్షం కురిసింది. ప్రభుత్వ, ప్రేవేటు ఉద్యోగులు, బాటసారులు విధులు ముగించుకొని ఇంటికి వెళ్తున్న సమయంలో జడివానతో తడిసిముద్దయ్యారు. రహదారులపై భారీగా నీరు చేరడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఫిల్మ్‌నగర్, ఎల్బీనగర్, వనస్థలిపురం, నాగోల్, మన్సూరాబాద్, సైదాబాద్, సంతోష్‌నగర్, చంపాపేట్‌లో వర్షం కురిసింది. భారీ వర్షం కారణంగా ట్రాఫిక్ జామ్ : నగరంలోని జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, అమీర్‌పేట్, ఎస్ఆర్ నగర్, సనత్‌నగర్, పంజాగుట్ట మైత్రివనం పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. పలు చోట్ల ట్రాఫిక్ రద్దీ నెలకొనడంతో బంజారాహిల్స్ కేబీఆర్ చౌరస్తా వద్ద ట్రాఫిక్ అదనపు డీసీపీ వేణుగోపాల్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ సునీల్?లు వాహనాల రద్దీ ఏర్పడకుండా స్వయంగా పర్యవేక్షించారు. ట్రాఫిక్ జామ్ ఏర్పడకుండా వాహనదారులకు పలు సూచనలు చేశారు. వర్షానికి విద్యుత్ స్తంభం కూలి ఆటో ధ్వంసం : హైదరాబాద్?లోని నాంపల్లి నియోజకవర్గం విజయనగర్ కాలనీలో వర్షం కారణంగా ఓ విద్యుత్ స్తంభం నేలకొరిగింది. అల్సభ హోటల్ సమీపంలో ఈ ఘటన జరిగింది. పార్క్ చేసి ఉన్న ఆటోపై స్తంభం పడటంతో ఆ వాహనం పూర్తిగా ధ్వంసమైంది. విద్యుత్ వైర్లు సమీపంలోని కారుపై పడటంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. అయితే ఘటన సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. ప్రమాదం అనంతరం విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమాచారం అందుకున్న విద్యుత్ శాఖ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మరమ్మతు పనులు చేపట్టారు. ఆ ప్రాంతంలో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయం : రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కురిసిన భారీ వర్షంతో పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఈరోజు సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం మారి కుండపోత వర్షం కురవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రోడ్లపై భారీగా వర్షపు నీరు చేరడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. కొన్ని ప్రాంతాల్లో ట్రాఫిక్ నెమ్మదిగా సాగంది. మరోవైపు లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచిపోయింది. భారీ వర్షంతో వాతావరణం చల్లబడగా, ప్రజలకు ఎండ వేడి నుంచి కొంత ఉపశమనం లభించింది. అధికారులు పరిస్థితిని పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు చేపడుతున్నారు.

# ఎస్ ఐ ఆర్ ప్రత్యేక హెల్ప్ డెస్క్‌ను పరిశీలించిన

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.







**ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 18 (పీపుల్స్ న్యూస్)**
ఓటరు జాబితా సవరణలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకూడదని, ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక హెల్ప్ డెస్క్‌ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు పరిశీలించారు. ఈ సందర్భంగా హెల్ప్ డెస్క్ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలు, ఓటరు జాబితా సవరణ ప్రక్రియ, దరఖాస్తుల స్వీకరణ, నమోదు, పరిష్కార విధానాలపై అధికా రులను అడిగి తెలుసుకున్నారు. ఓటర్లకు అవసరమైన సమాచా రం, మార్గదర్శకాలను సకాలంలో అందించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని సూచించారు.
అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు చేపట్టాలని, పేర్ల చేర్పు, తొలగింపు, సవరణలకు సంబంధించిన దరఖాస్తులను వేగవంతంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. హెల్ప్ డెస్క్‌కు వచ్చే ప్రజలకు మర్యాదపూర్వకంగా స్పందిస్తూ వారి సందేహాలను వెంటనే నివృత్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ చందర్ శేఖర్, డి పి ఆర్ ఓ రఫిక్, అడిషనల్ పీడీ శ్రీనివాస్, ఎన్నికల డి టీ నితీష్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వనమహోత్సవ కార్యక్రమంలో మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

**ఖమ్మం/జూన్18/(పీపుల్స్ న్యూస్)**
వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, జిల్లా అటవీ అధికారి అనూజ్ అగర్వాల్ లతో కలిసి కలెక్టరేట్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పర్యావరణ పరిరక్షణ, హరితాభివృద్ధి లక్ష్యంగా నిర్వహిస్తున్న వనమహోత్సవ కార్యక్రమంలో ప్రతిఒక్కరు పాలుపంచుకోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు. పర్యావరణ సమతుల్యతను కాపాడడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని పెంచి పెద్ద చెట్లుగా తీర్చిదిద్దడం ద్వారా భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించగలమని అన్నారు. అంత



కుముందు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా గుర్రంగుడ నుండి వర్చువల్ గా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో ఏర్పాటుచేసిన అరణ్య పార్క్ ల ప్రారంభోత్సవ కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారాన్ని కలెక్టరేట్ సమావేశ మందిరం నుండి తిల కించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో కె. శ్రీరామ్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, ఆర్టీవో సభ్యులు జి. వెంకన్న, అటవీ, వివిధ శాఖల అధికారులు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఎల్బి స్టేడియం పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ అంక్షలు

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూన్ 18 (పీపుల్స్ న్యూస్) :** పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం 04:00 గంటలకు లాల్ బహదూర్ శాస్త్రి (ఎల్‌బీ) స్టేడియంలో ఒక కార్యక్రమం నిర్వహించబడుతోంది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ , తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి లు ముఖ్య అతిథులుగా విచ్చేయనున్నారు. ఈ నేపథ్యంలో, ఎల్‌బీ స్టేడియం పరిసర ప్రాంతాలలో సాయంత్రం వేళల్లో సాధారణం నుండి మోస్తరు ట్రాఫిక్ రద్దీ ఏర్పడే అవకాశం ఉంది. వాహనదారులు, ప్రయాణికులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ గమ్యస్థానాలకు చేరుకోవడానికి, సాయంత్రం వేళల్లో రవీంద్ర భారతి నుండి నాంపల్లి రోడ్డు వరకు, లిబర్టీ నుండి అబిడ్స్ రోడ్డు వరకు, బషీర్‌బాగ్ జంక్షన్ , దాని పరిసర ప్రాంతాలు, ఏఆర్ పెట్రోల్ పంప్ నుండి నాంపల్లి వరకు, బిజెఆర్ విగ్రహం నుండి అబిడ్స్ వరకు మార్గాలలో ప్రయాణించకుండా ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాల్సిందిగా సూచించారు. నగర పౌరులు , ప్రయాణికులు పైన పేర్కొన్న ట్రాఫిక్ సూచనలను గమనించి, తమ ప్రయాణ సమయాన్ని గమ్యస్థానాలను బట్టి ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలన్నారు. ఈ మార్గాలలో ప్రయాణాలను నివారించాలని కోరారు. ఎప్పటికప్పుడు తాజా ట్రాఫిక్ అప్‌డేట్‌ల కోసం మా అధికారిక సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లైన హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ ఫేస్‌బుక్ పేజీ (facebook.com/HYDTP) , ట్విట్టర్/ఎక్స్ ఖాతా (ఏన్ఖూ) లని ఫాలో అవ్వగలరు. ప్రయాణంలో ఎలాంటి అత్యవసర పరిస్థితి ఎదురైనా లేదా ప్రయాణ సహాయం కోసమైనా దయచేసి మా ట్రాఫిక్ హెల్ప్‌లైన్ నంబర్ 9010203626 ను సంప్రదించాల్సిందిగా కోరుతున్నాము.

# సకల సౌకర్యాలతో ప్రైవేటుకు దీటుగా - అందరి దృష్టినీ ఆకర్షిస్తోన్న 'ఆరుట్ల పాఠశాల'



**రంగారెడ్డి జిల్లా:** ఆరుట్లలో సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించిన తెలంగాణ పబ్లిక్ స్కూల్ రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు, తల్లిదండ్రులను ఆకర్షిస్తోంది. విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా పాఠశాల పని చేస్తుండటంతో తమ పిల్లలను అక్కడ చేర్పించడానికి ఆసక్తి చూపిస్తున్నారు. సకల సౌకర్యాలతో ప్రైవేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల తమ ప్రాంతంలో రావడంపై విద్యార్థుల ఆనందానికి అవధి లేకుండా పోయింది.సకల సౌకర్యాలతో ఆరుట్ల పాఠశాల : ఒకప్పుడు ఆరుట్ల అంటే ఆరుట్ల కమలాదేవి, ఆరుట్ల రామచంద్రారెడ్డిల సాయుధ పోరాటాలు గుర్తుకు వచ్చేవి. కానీ ఇప్పుడు సకల సౌకర్యాలతో ఏర్పాటైన ఆరుట్ల పాఠశాల అదే స్థాయిలో పేరు ప్రఖ్యాతి గడిస్తోంది. గతంలోనే ఆరుట్ల పాఠశాలలో ప్రైమరీ స్కూల్ నుంచి ఇంటర్మీడియట్ వరకు ఒకే ప్రాంగణంలో ఉండటంతో ప్రభుత్వం ఆ పాఠశాలను పైలట్ ప్రాజెక్టుగా ఎంచుకొని ఆధునిక హంగులతో తీర్చిదిద్దింది. ప్రీ ప్రైమరీ స్కూల్‌ను నిర్మించారు. విద్యార్థులకు సకల సౌకర్యాలు ఉంటేనే విద్యార్థుల చదువు సజావుగా సాగుతుందని ఆ మేరకు ప్రభుత్వం ఏర్పాట్లను చేసింది. ఆరుట్లలో ఏర్పాటు చేసిన తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు.పౌష్టికాహారం, రవాణా సౌకర్యం అందుబాటులోకి : పాఠశాలలో అన్ని సౌకర్యాలు ఉండటంతో విద్యార్థులకు అన్ని విధాలుగా సహకరిస్తూ బోధిస్తున్నామని ఉపాధ్యాయులు చెబుతున్నారు. గతేడాది పదో తరగతి పరీక్షల్లో 93 శాతం ఉత్తీర్ణత సాధించడంతో ఈసారి 1,840 మంది కొత్త విద్యార్థులు అడ్మిషన్ తీసుకున్నట్లు తెలిపారు. విద్యార్థులందరికీ మెరుగైన విద్యాబోధనతో పాటు పౌష్టికాహారం, రవాణా సౌకర్యం కల్పిస్తుండటంతో పాఠశాలకు డిమాండ్ పెరిగిందని చెబుతున్నారు. పదో తరగతిలో 596 మార్కులు సాధించేలా విద్యార్థులను తయారు చేయడం తమ లక్ష్యమని హెడ్ ఆఫ్ ది స్కూల్ గిరిదర్ గౌడ్ అన్నారు."తెలంగాణ పబ్లిక స్కూల్ అనే కాన్సెప్ట్ కింద ఒక సంవత్సరం క్రితం ప్రాథమిక పాఠశాల, మోడల్ స్కూల్, హై స్కూల్ ఈ మూడు కలిపి అభివృద్ధి చేయడం ప్రారంభించారు. 630 మంది విద్యార్థులతో స్టార్ట్ అయిన ఈ స్కూల్, ఈరోజు 1840కి చేరుకుంది. పాఠశాలలో అన్ని వసతులు ఉండటంతో తల్లిదండ్రులు తమ పిల్లలను ఇక్కడ చేర్పించేందుకు ఆసక్తి చూపుతున్నారు. దాదాపు 3 వేల మందికి పైగా డిమాండ్? వచ్చింది. కానీ అంతమందిని చేర్చుకోలేం కదా" – గిరిధర్ గౌడ్, హెడ్ ఆఫ్ ది స్కూల్సంతోషం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు, తల్లిదండ్రులు : పాఠశాలలో కేవలం తరగతుల బోధనే కాకుండా విద్యార్థుల సమగ్రాభివృద్ధికి ఆటలు, కళారూపాల్లో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. ఆటల్లో జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనేలా సిద్ధం చేస్తున్నామని గిరిధర్ గౌడ్ తెలిపారు. రన్నింగ్, కబడ్డీ, కోకో, ఫుట్‌బాల్, బాస్కెట్ బాల్ వంటి అన్ని ఆటల్లోనూ సుశిక్షితులుగా మారుస్తున్నారని విద్యార్థులు అంటున్నారు."ఫస్ట్ నుంచి ఇంటర్ వరకు ఇక్కడే చదివాను. నేను స్టేట్ లెవెల్‌లో బాస్కెట్ బాల్ ఆడాను. ఇండియా తరపున ఆడాలని కోరుకుంటున్నాను. అందుకోసం నా వంతు నేను కృషి చేస్తాను. – ఓ విద్యార్థివిద్యార్థులకు కేవలం పాఠ్య పుస్తకాలలోనివే కాకుండా పోటీ పరీక్షలకు ఉపయోగపడేలా బోధిస్తున్నారని విద్యార్థులు, తల్లిదండ్రులు అంటున్నారు. ప్రైమరీ తరగతుల నుంచే సామాజిక బాధ్యత అవగాహన నేర్పే విధంగా పనిచేస్తున్నట్లు వివరించారు. ఇటువంటి పాఠశాలలో తమ పిల్లలకు చోటు దక్కడంపై తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్‌లో రాష్ట్రమంతటా ఆధునిక హంగులతో మంచి విద్యాబోధన జరిగే ప్రభుత్వ బడులు బలోపేతం చేయాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.ఇక్కడ అన్ని సౌకర్యాలు ఉన్నాయి. గత సంవత్సరం ఇద్దరు పిల్లలను చేర్పించాను. ఇప్పుడు మా పాప చదువులో చాలా మెరుగయ్యింది. ఇంత మంచి వసతులు కల్పించటం, అలాగే ఇక్కడ భోజన సౌకర్యం కూడా కల్పించడంతో చాలా సంతోషంగా ఉంది. రవాణా సౌకర్యం కూడా ఏర్పాటు చేయడం నిజంగా గొప్ప విషయం.

# పంటలకు 'సౌర కంచె' రక్షణ - కోతులు, అడవి పందులపై రైతుల విజయం

ఆ ప్రాంతంలో ఒకప్పుడు కోతులు, అడవి పందులు అక్కడి రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేసేవి. సరిగ్గా పంట చేతికి వచ్చే సమయానికే అవి విధ్వంసం సృష్టిస్తుండేవి. రైతులు ఏం చేయాలో తోచక తలపట్టుకుని కూర్చునే వారు. కానీ ఇప్పుడు వారికి ఆ బెడద పోయింది. ఆధునికంగా వచ్చిన సౌర కంచె వారి పంటలను కాపాడుతోంది. ఇదంతా యాద్రాద్రి భువనగిరి జిల్లాలోని 30 మంది రైతుల విజయం. ప్రభుత్వ సహకారంతో ఆ రైతులంతా సౌర విద్యుత్? కంచెలను ఏర్పాటు చేసుకున్నారు. ఇలా చేసుకున్న వారిలో సగం మంది మహిళా రైతులే ఉన్నారు.నాబార్డు అధికారుల దృష్టికి సమస్య : ప్రధానంగా తుర్కపల్లి, భువనగిరి మండలాల్లో కోతులు, అడవి పందుల బెడదతో అక్కడి రైతులు తీవ్రంగా నష్టపోయేవారు. ఈ సమస్యకు పరిష్కారంగా జాతీయ వ్యవసాయ గ్రామీణాభివృద్ధి బ్యాంకు (నాబార్డు), స్వచ్ఛంద సంస్థల పిలుపు వీరికి మేలు కలిగించింది. వీరి దుస్థితిని గమనించి నాబార్డు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అప్పుడు వారు స్పందించి సహాయం చేయటానికి ముందుకు వచ్చారు. సౌర విద్యుత్? కంచెతో వీరి సమస్యకు పరిష్కారం చూపించారు.ఎకరా భూమికి రూ.30 వేలు : సౌర కంచెలను ఏర్పాటు చేయటానికి ప్రయోగాత్మకంగా మొదట నలుగురు రైతులను ఎంపిక చేశారు. వారికి ఎకరా భూమికి రూ.30 వేలు ఖర్చు అయ్యింది. దాంట్లో రూ.19 వేలు నాబార్డు గ్రాంటుగా అందించింది. మిగిలిన రూ.11 వేలను రైతులు సొంతంగా పెట్టుకున్నారు. ఇలా రైతులకు ప్యానెల్?, బ్యాటరీ, తీగలను కొనిచ్చారు. ఆ తర్వాత వారికి శిక్షణ ఇవ్వటంతో సౌర కంచెలను ఏర్పాటు చేసుకున్నారు. అనంతరం ఆర్‌డీఎస్‌ఎస్, ఏఐడీ స్వచ్ఛంద సంస్థలు దాతల ద్వారా సాయం అందించడంతో మరో 26 మంది రైతులు కంచెలను ఏర్పాటు చేసుకున్నారు. ఇక్కడి రైతులు గత యాసంగి సీజన్?లో కూరగాయలు, మొక్కజొన్న సాగుచేశారు. అప్పుడు పంటలను కోతులు, అడవి పందులు నాశనం చేశాయి. కానీ సౌర కంచెతో ప్రస్తుతం పొలాలు పంటలతో నిండుగా ఉన్నాయి.

# నిరుపేదల ఇళ్లను కూల్చి వేసిన హెచ్ఎండిఏ అధికారులు

■ భయభ్రాంతులకు గురిచేసిన హెచ్ఎండిఏ అధికారులు

■ మాకు ఎలాంటి నష్టపరిహారం అందలే రైతులు ఆవేదన







**పటాన్ చెరు : జూన్ 18 (పీపుల్స్ న్యూస్)** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు మండల పరిధిలోని పెద్దకంజర్ల గ్రామంలో సర్వే నంబర్ 125 భూమిలో నిరుపేదల ఆవాసాలను హెచ్ఎండిఏ అధికారులు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా కూల్చివేతలు చేపట్టడంపై నిరుపేద రైతులు తీవ్ర భయాందోళనలకు లోనయ్యారు. తమకు ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా తమ భూమిలో ఏర్పాటు చేసుకున్న నివాసాలను కూల్చివేయడంపై కొమరం గూడెం యాదమ్మ, కంది స్వామి, రైతులు కన్నీరు మున్నీరయ్యారు. గతంలో పేద దళితులమైన మాకు ఇందిరాగాంధీ జీవనోపాధి కోసం ఈ భూములను కేటాయించిందని అందులో వ్యవసాయం చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నామని రెండు తరాలు మారడంతో తమ కుటుంబం సభ్యులు సంఖ్య పెరగడంతో ఇంటి స్థలాలు లేక ఇక్కడ నివాసాలను ఏర్పాటు చేసుకుంటున్నామని కానీ రెవిన్యూ హెచ్ఎండిఏ అధికారులు హెచ్ఎండిఏ సంస్థ కు భూమిని కేటాయించామని తమకు నష్టపరిహారం చెల్లించామని చెబుతున్నారన్నారు. కానీ మాకు ఎలాంటి నష్టపరిహారం ఇప్పటివరకు అందలేదు మేము ఎవరికీ భూమిని ఇవ్వలేదని రైతులు గోడు వెళ్ళబోశారు. తమ తాత ముత్తాతల నుంచి ఇదే భూమిలో తాముంటున్నామని ఇప్పుడు ఏ విధంగా ప్రభుత్వం తమ భూమిని లాక్కుంటుందని ప్రశ్నించారు. తమ భూమి ఎవరికి ఇచ్చేది లేదని ఇక్కడ తమకు ఎలాంటి ఇబ్బంది చేసిన మూకుమ్మడిగా కుటుంబ ఆత్మహత్యలే శరణ్యమని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు నాయకులు, అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు.

# నోటీసులిచ్చి జేబులు నింపుకుంటున్న ఆల్విన్ కాలనీ సర్కిల్ టౌన్ ప్లానింగ్

◆ అడ్డగుట్ట సొసైటీ లో వెలుస్తున్న అక్రమ నిర్మాణాలు

◆ వసూల్ రాజాలుగా కిందిస్థాయి సిబ్బంది

◆ అడ్డూ అదుపు లేకుండా అక్రమ నిర్మాణాలు


◆ చోద్యం చూస్తున్న అధికారులు

**కూకట్ పల్లి : జూన్ 18 (పీపుల్స్ న్యూస్)** శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్ కాలనీ సర్కిల్ 51 టౌన్ ప్లానింగ్ విభాగంలో తవ్విన కొద్దీ అవినీతి, అక్రమాలు జరుగుతున్నా అధికారులు ఏమాత్రం స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ఆల్విన్ కాలనీ సర్కిల్ (51) అడ్డగుట్ట సొసైటీ లో అడ్డు అదుపు లేకుండా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని స్థానికంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. పట్టణ ప్రణాళిక విభాగంలో కొందరు సిబ్బంది వసూల్ రాజాలుగా మారుతున్నారని స్థానికులు గగ్గోలు పెడుతున్నా అధికారులు మాత్రం వాటిని ప్రవేశ పెడుతున్నారని అంటున్నారు. ఓవైపు టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణం దారులకు నోటీసులు ఇచ్చినప్పటికి వాటిని కూల్చి వేయడంలో ఉదాసీన వైఖరి ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. అంతేకాకుండా అక్రమ నిర్మాణాలను కూల్చి వేసే అధికారులు వాటి నిర్మాణాల సమయంలో అడ్డు కోవడం లేదనే విమర్శలు బాహాటంగా వినిపి స్తున్నా యి. టౌన్ ప్లానింగ్ అధికారుల కనుసన్నల్లో నే అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా ఉన్నతాధికారులు సైతం చూసీచూ డనట్లు వ్యవహరించడం లో అంతర్యం ఏమిటని ప్రజలు ప్రశ్ని స్తున్నారు. నిబంధ నలకు నీళ్లొదిలి పెద్ద ఎత్తున అపార్ట్ మెంట్లు నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను అదుపు చేయాలన్న ప్రజల ఫిర్యాదులు బుట్టదాఖలు అవుతున్నాయి. విచ్చల విడిగా అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే అధికారులు మాత్రం నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకుంటున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకు ంటారా లేక లంచాలు కె పరిమితం అవుతారా అనేది వేచి చూడాలి.






# మీ అమ్మ పేరుతో ఓ మొక్కను నాటండి - సెల్ఫీ తీసుకుని గిఫ్ట్ అందుకోండి



పర్యావరణాన్ని కాపాడుకోవడం ఏ ఒక్కరో చేయాల్సిన పని కాదు. మనమంతా ఐకమత్యంగా చేయాల్సిన బృహత్?కార్యం. మొక్కలు చెట్లుగా ఎదిగి, చెట్లు వనంగా మారినప్పుడే ప్రయోజనం ఉంటుంది. ఏదైనా ఒక కొత్త శకానికి నాంది పలకాలన్నా, మంచి దారిలో మార్పు మొదలవ్వాలన్నా విద్యార్థులే చాలా ముఖ్యం. ఎందుకంటే బావి భారత భవిష్యత్తుకు వారే కీలకం కదా! వారికి అడవుల ఆవశ్యకతను తెలిసేలా చేయడం ఎంతో అవసరం. అందుకని ప్రకృతిపై ప్రీతిని పెంచడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో 'జాతీయ విద్యార్థి పర్యావరణ పోటీ – విత్తనం నుంచి వృక్షం వరకు 2026' కార్యక్రమం మొదలైంది.ఈ పోటిల్లో విద్యార్థులు పర్యావరణ పరిరక్షణలో పాలు పంచుకోవచ్చు. అంతేకాకుండా ఆకర్షణీయమైన బహుమతులను సైతం సొంతం చేసుకోవచ్చు. మరి మీరూ ఈ పోటీల్లో పాల్గొని గిఫ్ట్ అందుకోవాలని అనుకుంటున్నారా? ఇంకెందుకు ఆలస్యం. ఆ ప్రాసెస్ ఏంటో తెలుసుకుందాం రండి.ఈ పోటీలో పాల్గొనడానికి ఏం చేయాలంటే? : "ఏక్ పేడ్ మాకే నామ్ అంటే 'అమ్మ పేరుతో ఓ మొక్క' అనే కార్యక్రమం ఈ నెల 19న ప్రారంభం కానుంది. ఇందులో పాల్గొనే విద్యార్థులంతా తమ తల్లి పేరు మీద ఒక మొక్కను నాటాలి. సెల్ఫీ తీసుకోవాలి. దానిని నేషనల్ గ్రీన్ కార్ప్ (ఎన్‌జీసీ) పోర్టర్?లో అప్?లోడ్? చేయాలి. ఫొటో అప్?లోడ్? చేసిన వెంటనే మీ సెల్ఫీతో కూడిన 'ఈ – సర్టిఫికెట్' జనరేట్ అవుతుంది. ఏ విద్యాసంస్థనైతే ఎక్కువ మంది విద్యార్థులతో మొక్కలు నాటిస్తారో వారిని గుర్తించి ప్రత్యేక నగదు ప్రోత్సహకాలు అందజేస్తారు.విద్యార్థులు ఏ మొక్కనైతే నాటుతారో దాని సంరక్షణ బాధ్యతను కూడా తీసుకోవాల్సి ఉంటుంది. అందుకోసం నిధులనూ వెచ్చించాల్సి ఉంటుంది. మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి. అలాగే సీడ్? బాల్స్? అంటే విత్తన బంతులను తయారు చేయడంలోనూ విద్యార్థులు చురుకుగా పాల్గొనాలి. అప్పుడే విద్యార్థులకు ప్రత్యేక ప్రోత్సాహకం అందుతుంది.'మొక్కలు నాటడమే కాదు. వాటిని సంరక్షించడమూ ముఖ్యం. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న స్కూల్స్?లోని విద్యార్థులంతా ఈ కార్యక్రమంలో పాల్గొనాలి. పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలి' – బర్ల స్వామి, ఎన్?జీసీ కో–ఆర్డినేటర్కలెక్టర్? చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు : ఈ పోటీలు జులై 15 నుంచి సెప్టెంబర్? 15 వరకు జరుగుతాయి. పోటీలో పాల్గొన్న వారందరికీ సర్టిఫికెట్ జనరేట్ అవుతుంది. సెప్టెంబర్ 20న ఫలితాలు వెల్లడిస్తారు. జిల్లాల వారీగా అత్యధిక స్కోర్ సాధించిన విద్యార్థులకు, ఎక్కువ మంది విద్యార్థులు పాల్గొనేలా చేసిన ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందజేస్తారు.రాష్ట్ర స్థాయిలో గుర్తింపు : ఎవరైతే విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యధిక స్కోరు సాధిస్తారో ఆ విద్యార్థులకు, ఎక్కువ సంఖ్యలో పాల్గొన్న జిల్లాకు ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి అభినందన పత్రాన్ని అందజేస్తారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఎక్కువ సంఖ్యలో పాల్గొని, మొక్కులు నాటాలని పర్యావరణ వేత్తలు చెబుతున్నారు. దీనికి పాఠశాలలకు సంబంధించిన హెచ్ఎంలు, ఉపాధ్యాయులు తమవంతు కృషి చేయాలని కోరుతున్నారు.మొక్కలను నాటడం వల్ల కలిగే ప్రయోజనాలు : మొక్కలు నాటి వాటిని సంరక్షించడం వల్ల పరిసర ప్రాంతాల్లో ఆహ్లాదకర వాతావరణాన్ని ఏర్పాటు చేసుకోవచ్చు. స్వచ్ఛమైన గాలిని పొందవచ్చు. చెట్లను కాపాడడం వల్ల వర్షాలు బాగా కురుస్తాయి. భూగర్భ జలాలు నిండుగా ఉంటాయి. పంటలు పండడానికి ఎలాంటి ఇబ్బందులు ఉండవు. కరవు, కాటకాలు ప్రజలను ఇబ్బందులు పెట్టవు. సకాలంలో వర్షాలు పడడం వల్ల రాష్ట్రమంతా పచ్చదనంతో ఆరోగ్యంగా సస్యశామలంగా విరాజిల్లుతుంది.

# వాహనాల్లో నిర్దేశిత సీటింగ్ సామర్థ్యం కంటే ఎక్కువ మంది పిల్లలను పంపవద్దు

**- హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ డి. జోయల్ డేవిస్**










**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూన్ 18 (పీపుల్స్ న్యూస్) :** వాహనాల్లో నిర్దేశిత సీటింగ్ సామర్థ్యం కంటే ఎక్కువ మంది పిల్లలను పంపవద్దని హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ డి. జోయల్ డేవిస్ అన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లపై హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల పూర్తి భద్రత , రక్షణను నిర్ధారించే ఉద్దేశ్యంతో, అనుమతించబడిన సీటింగ్ సామర్థ్యానికి మించి పిల్లలను తరలిస్తున్న పాఠశాల వాహనాలపై , మద్యం సేవించి వాహనాలు నడిపే డ్రైవర్లపై హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ ఒక ప్రత్యేక తనిఖీ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ ప్రత్యేక తనిఖీలు ఈ నెల 16 నుండి ప్రారంభమయ్యాయి హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ విభాగం పాఠశాల వాహనాలైన బస్సులు, వ్యాన్లు , ఆటో రిక్షాలలో పరిమితికి మించి విద్యార్థులను తరలించడం, మద్యం మత్తులో వాహనాలు నడపడం ఇతర ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించడంపై ఈ ప్రత్యేక తనిఖీలను అత్యంత కఠినంగా నిర్వహిస్తోంది. ఈ తనిఖీలలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందాలు వివిధ పాఠశాల యాజమాన్యాలతో సమావేశాలు నిర్వహించాయి. తమ ద్విచక్ర వాహనాలపై పరిమితికి మించి పిల్లలను కూర్చోబెట్టుకుని ప్రయాణించే తల్లిదండ్రులకు ప్రత్యేకంగా కౌన్సిలింగ్ ఇచ్చి, విద్యార్థుల భద్రత దృష్ట్యా వారు పాటించవలసిన నిబంధనలు జాగ్రత్తలను స్పష్టంగా వివరించారు. ఈ ప్రత్యేక తనిఖీలలో భాగంగా, హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ఇప్పటివరకు స్కూల్ బస్సులు, వ్యాన్లు మరియు ఆటోలతో కలిపి మొత్తం 1852 వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. వీటిలో, అనుమతించబడిన సీటింగ్ సామర్థ్యానికి మించి పాఠశాల పిల్లలను ప్రమాదకరంగా తరలిస్తున్నందుకు గానూ స్కూల్ ఆటో రిక్షాలపై మొత్తం 149 కేసులు నమోదు (డీఈసీ) చేయడం జరిగింది. అంతేకాకుండా, పాఠశాల పిల్లలను రవాణా చేస్తూ మద్యం సేవించిన స్థితిలో (అతిఐఅనివఅ ఐతిఅంతిఈ) పట్టుబడిన 02 ఆటో రిక్షా డ్రైవర్లపై కూడా కేసులు నమోదు చేశారు. హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ తల్లిదండ్రులందరినీ ప్రత్యేకంగా అభ్యర్థిస్తోంది. ఎందుకంటే పరిమితికి మించి పిల్లలను వాహనాలలో రవాణా చేయడం వారి ప్రాణాలకే ముప్పుగా పరిణమిస్తుంది. పిల్లలను పాఠశాలలకు పంపేందుకు వాహనాలను ఏర్పాటు చేసుకునే ముందు, సదరు వాహన డ్రైవర్ యొక్క డ్రైవింగ్ లైసెన్స్ , వాహన రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ , ఇన్సూరెన్స్ సర్టిఫికేట్ మరియు ఫిట్‌నెస్ సర్టిఫికేట్ వంటి అన్ని తప్పనిసరి పత్రాల యొక్క చెల్లుబాటును ఒకటికి రెండుసార్లు సరిచూసుకోవాలని మేము పాఠశాల యాజమాన్యాలను తల్లిదండ్రులను కోరుతున్నాము. హైదరాబాద్ నగరంలో పాఠశాల విద్యార్థుల భద్రత , రక్షణ ప్రయోజనాల దృష్ట్యా, స్కూల్ బస్సులు, వ్యాన్లు లేదా ఆటోలు ఎలాంటి ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడినా, పౌరులు ఆ సమాచారాన్ని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ యొక్క అధికారిక ఫేస్‌బుక్ (ఛిఎవఎవిఈసీ), ఎక్స్ (ఒఛ్‌వఠీ) ఖాతాల ద్వారా గానీ, లేదా ట్రాఫిక్ హెల్ప్‌లైన్ నంబర్ (9010203626) ద్వారా గానీ మాకు తక్షణమే నివేదించవలసిందిగా అభ్యర్థిస్తున్నాము.

# సంజయ్ గాంధీనగర్ లో పర్యటించిన మేయర్ మహంకాళి స్వామి





**పెద్దపల్లి/గోదావరిఖని, జూన్ 18**

అంటువ్యాధుల నుండి అప్రమత్తంగా ఉండాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. వార్డు సందర్శనలో భాగంగా గురువారం 46 వ డివిజన్ సంజయ్ గాంధీ నగర్ ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటే దోమలు , ఈగలకు నిలయమై అంటు వ్యాధులు విజృంభించే అవకాశం ఉంటుందని అన్నారు. డెంగ్యూ , మలేరియా వంటి అంటు వ్యాధుల బారిన పడి ఆసుపత్రుల చుట్టూ తిరగవలసి వస్తుందని అన్నారు. కాబట్టి చెత్త బహిరంగ ప్రదేశాలలో , కాలువల్లో వేయకుండా నగర పాలక సంస్థ వాహనాలకు అందించాలని కోరారు. కాగా ఈ సందర్భంగా సంజయ్ గాంధీ నగర్ రోడ్ లో సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ చేపట్టి రోడ్డుకు ఇరువైపులా దారికి అడ్డంగా పెరిగిన పొదలు , చెట్ల కొమ్మలు , నాలా శుభ్రం చేయడానికి వీల్లేకుండా పైన పరిచిన రాళ్ళను తొలగించారు , నాలాల లో పూడిక తొలగించారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, నగర పాలక సంస్థ అధికారులు నవీన్, మీర్, పబ్బాల శ్రీనివాస్ . సంపత్, చంద్రా రెడ్డి, మెప్మా సిఓ ఊర్మిళ తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ ఆధారాల విశ్లేషణలో పోలీస్ అకాడమీలో ఆధునిక శిక్షణ









**హైదరాబాద్ , క్రైమ్ బ్యూరో జూన్ 18 (పీపుల్స్ న్యూస్):** తెలంగాణ పోలీస్ అకాడమీ లో కానిస్టేబుల్ నుండి ఇన్‌స్పెక్టర్ స్థాయి వరకు ఫీల్డ్ పోలీసు అధికారుల దర్యాప్తు నైపుణ్యాలను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న కాల్ డీటైల్ రికార్డులు , ఇంటర్నెట్ ప్రోటోకాల్ డీటైల్ రికార్డులు , టవర్ డంప్ విశ్లేషణ, సోషల్ మీడియా ప్రొఫైలింగ్, డిజిటల్ ఫుట్‌ప్రింట్ అనాలిసిస్ వంటి అంశాలపై నాలుగు రోజుల పాటు ఫాస్ట్ ట్రాక్ శిక్షణ కార్యక్రమం బుధవారం విజయవంతంగా ముగిసింది.తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష్ బిష్త్, ఐపీఎస్ ప్రత్యేక చొరవతో నిర్వహిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమం సైబర్ నేరాల దర్యాప్తులో ఫీల్డ్ అధికారుల సామర్థ్యాలను పెంపొందించేందుకు రూపొందించారు. ముఖ్యంగా కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లు , ఇన్‌స్పెక్టర్లు ఆధునిక సాంకేతిక ఆధారాలను సమర్థవంతంగా విశ్లేషించి నేరాలను ఛేదించేందుకు అవసరమైన నైపుణ్యాలను ఈ కోర్సు ద్వారా పొందుతున్నారు.ఈ 5వ బ్యాచ్‌లో మొత్తం 31 మంది అధికారులు శిక్షణ పొందారు. వీరిలో 1 ఇన్‌స్పెక్టర్, 6 మంది సబ్ ఇన్‌స్పెక్టర్లు, 3 మంది హెడ్ కానిస్టేబుళ్లు మరియు 21 మంది పోలీసు కానిస్టేబుళ్లు ఉన్నారు. కోర్సు ముగింపు కార్యక్రమం కోర్సు డైరెక్టర్ వి. భాస్కర్, డీఎస్పీ , కోర్సు కోఆర్డినేటర్, సైబర్ నిపుణుడు ప్రగతి రతన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ నేటి కాలంలో సైబర్ నేరాలు, ఆర్థిక మోసాలు, సోషల్ మీడియా ఆధారిత నేరాలు, వైట్ కాలర్ క్రైమ్స్ , ఆర్గనైజ్డ్ క్రైమ్ కేసుల దర్యాప్తులో డిజిటల్ ఆధారాల ప్రాముఖ్యత రోజురోజుకు పెరుగుతోందని తెలిపారు. కాల్ డీటైల్ రికార్డులు, ఇంటర్నెట్ ప్రోటోకాల్ డీటైల్ రికార్డులు, టవర్ డంప్ విశ్లేషణ, సోషల్ మీడియా ప్రొఫైలింగ్, డిజిటల్ ఫుట్‌ప్రింట్ అనాలిసిస్ వంటి అంశాలపై శిక్షణ పొందిన అధికారులు తమ యూనిట్లలో నేరాల దర్యాప్తును మరింత సమర్థవంతంగా నిర్వహించగలరని పేర్కొన్నారు.తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ మార్గదర్శకత్వంలో ప్రతి నెల ఇటువంటి సాంకేతిక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయని, రాష్ట్రంలోని అన్ని యూనిట్ల నుంచి అధికారులు ఫీల్డ్ సిబ్బందిని ఈ కోర్సులకు పంపించి ఆధునిక సైబర్ దర్యాప్తు పద్ధతులపై శిక్షణ పొందేలా చర్యలు తీసుకోవాలని కోర్సు డైరెక్టర్ వి. భాస్కర్, డీఎస్పీ కోరారు.ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా పోలీసు అధికారులు సాంకేతిక ఆధారాలను శాస్త్రీయంగా విశ్లేషించడం, డిజిటల్ నేరాలను వేగంగా ఛేదించడం ప్రజలకు మరింత సమర్థవంతమైన పోలీసు సేవలను అందించడంలో కీలక పాత్ర పోషించగలరని ఆయన తెలిపారు.

# ఖని ఆర్టీసీ డిపో మేనేజర్ చల్లా కవితా రెడ్డి ను సన్మానించిన రెడ్డి సంక్షేమ సంఘం






**పెద్దపల్లి/గోదావరిఖని, జూన్ 18.**

నూతనంగా డిపో మేనేజర్ గా బాధ్యతలు తీసుకున్న చల్లా కవితారెడ్డిని గోదావరిఖని రెడ్డి సంక్షేమ సంఘం ప్రతినిధులు సన్మానించారు. గురువారం స్థానిక ఆర్టీసీ బస్ స్టాండ్ కార్యాలయంలో రెడ్డి సంఘం ప్రతినిధులు డిపో మేనేజర్ కవితారెడ్డి నీ కలిసి శాలువాతో సన్మానించి, పూల బొకే ను అందించారు. ఈ సందర్భంగా రెడ్డి సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ గోదావరిఖని ఆర్టీసీ డిపోకు నూతన బాధ్యతలు తీసుకున్న కవిత రెడ్డికి స్వాగతం పలుకుతున్నట్లు ప్రయాణికుల సౌకర్యంతో మంచి సేవలు అందించాలని కోరారు. సంఘం తరఫున ఏలాంటి సహాయ సహకారాలు అవసరం ఉన్నా తమ వంతుగా ముందుంటామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు ఈద జగన్మోహన్ రెడ్డి, ఉమ్మెత్తల దేవేందర్ రెడ్డి, చందుపట్ల తిరుపతి రెడ్డి, చల్లా రవీందర్ రెడ్డి, పెంద్రి రమణ రెడ్డి, సందుపట్ల తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కేసుకు సంబంధించిన సమాచారాన్ని సకాలంలో అప్‌డేట్ చేయాలి


**- సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేశ్**





**సైబరాబాద్ కమిషనరేట్ , క్రైమ్ బ్యూరో జూన్ 18 (పీపుల్స్ న్యూస్) :** ప్రతి కేసుకు సంబంధించిన సమాచారాన్ని సకాలంలో అప్‌డేట్ చేయాలని అధికారులకు సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేశ్ ఆదేశించారు. గురువారం సైబరాబాద్ సీపీ ఆఫీసులోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్ లో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయనతో పాటు కమిషనరేట్ పరిధిలోని జోనల్ డీసీపీలు, అదనపు డీసీపీలు, క్రైమ్ విభాగాల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల భద్రత, చిన్నారుల రక్షణకు సంబంధించిన కేసులను అత్యంత ప్రాధాన్యంతో విచారించాలని అన్నారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నేరాల నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, పెండింగ్ కేసుల త్వరితగతిన పరిష్కారం, కోర్టు వ్యవహారాల పురోగతి , ప్రజా భద్రతకు సంబంధించిన అంశాలపై వివరించారు. పెండింగ్‌లో ఉన్న క్రిమినల్ కేసులు, కోర్టు కేసులు, పీటీ కేసులు, ఈ-ఓడబ్ల్యూ కేసులు, యూఐ కేసులు, కిడ్నాప్ కేసులు, సైబర్ క్రైమ్ కేసులు, పోక్సో, అత్యాచారం, హత్య కేసులు , ఇప్పటివరకు ఛేదించని గ్రేవ్ కేసుల దర్యాప్తు పురోగతిని సీపీ సమీక్షించారు. తీవ్రమైన నేరాల దర్యాప్తులో వేగం పెంచి, నిందితులను గుర్తించి చట్టం ముందు నిలబెట్టేందుకు అన్ని వనరులను వినియోగించాలని అధికారులను ఆదేశించారు. బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. జీరో ఎఫ్ఐఆర్ కేసుల నమోదు, ఇతర పోలీస్ స్టేషన్ల నుంచి వచ్చిన , బదిలీ చేసిన కేసుల వివరాలను సమీక్షించి, బాధితులకు తక్షణ సేవలు అందేలా చూడాలని పేర్కొన్నారు. డయల్-100 కాల్స్‌కు స్పందన, ఫుట్ పెట్రోలింగ్, క్షేత్రస్థాయి పోలీసింగ్, సీడీఆర్ విధుల నిర్వహణ, నేర నియంత్రణలో కన్విక్షన్ రేటు పెంపు అంశాలపై ప్రత్యేకంగా చర్చించారు. కేసుల దర్యాప్తు నాణ్యతను మెరుగుపరచి, కోర్టుల్లో శిక్షల పడే శాతాన్ని పెంచేందుకు పటిష్టమైన సాక్ష్యాధారాలు సమర్పించాలని సూచించారు. సీసీటీఎన్ఎస్ డేటా అప్‌డేషన్, ఈ-సైట్ ఎఫ్ఐఆర్ విధానం అమలు, సైబర్ నేరాల దర్యాప్తు, ఆర్థిక నేరాల విచారణ , డిజిటల్ రికార్డుల నిర్వహణపై కూడా సమీక్ష నిర్వహించారు. డ్రగ్స్ నిర్మూలన చర్యలు, కార్మిక శిబిరాల (లేబర్ క్యాంప్స్) పరిస్థితులు, పెండింగ్ నాన్-బెయిలబుల్ వారెంట్ల అమలు, లోక్ అదాలత్ ద్వారా కేసుల పరిష్కారం తదితర అంశాలపై కూడా సమావేశంలో చర్చించారు. ట్రాఫిక్ నిర్వహణకు సంబంధించి ఐటీ కారిడార్, ప్రధాన జంక్షన్లు, రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలను తగ్గించేందుకు చేపడుతున్న చర్యలను సమీక్షించారు. ప్రజల భద్రత, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, నేరాల నియంత్రణ , బాధితులకు సత్వర న్యాయం అందించడం పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమన్నారు. ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేస్తూ పెండింగ్ కేసుల పరిష్కారం, మహిళలు , చిన్నారుల భద్రత, సైబర్ నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ఈ సమావేశం లో అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, కుత్బుల్లాపూర్ డీసీపీ ఎస్. కోటి రెడ్డి, కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్, శేరిలింగంపల్లి డీసీపీ సి. హెచ్. శ్రీనివాస్, ట్రాఫిక్ డీసీపీ శేషాద్రిని రెడ్డి, డీసీపీ క్రైమ్స్ ముత్యం రెడ్డి, డీసీపీ స్పెషల్ బ్రాంచ్ వై.వి.ఎస్. సుధీంద్ర, డబ్ల్యు అండ్ సీఎస్‌డబ్ల్యు డీసీపీ సృజన కరణం, సైబర్ క్రైమ్స్ డీసీపీ టి. సాయి మనోహర్, ఎస్ఓటీ డీసీపీ శోభన్ కుమార్, సైబరాబాద్ సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, ఏడీసీపీలు, ఏసీపీలు, ఎస్ హెచ్ ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణుడు సంచరించిన పుణ్యక్షేత్రాలు- సప్త మోక్ష ధామాల విశేషాలివే!



మన సంప్రదాయం ప్రకారం దేవాలయ సందర్శన అనేది కేవలం పూజలు, ప్రార్థనలకు మాత్రమే పరిమితం కాదు. ఇది మన సంస్కృతి, ఆధ్యాత్మికత, శాస్త్రీయత మరియు మానసిక ప్రశాంతతకు ప్రతీకగా నిలుస్తుంది. మహాభారతంలో పాండవులు, రామాయణంలో శ్రీరాముడు, పరశురాముడు, బలరాముడు వంటి గొప్ప గొప్ప పురాణ పురుషులు కూడా పవిత్ర క్షేత్రాలను, ఆలయాలను సందర్శించి తీర్థయాత్రల ఆవశ్యకతను మానవాళికి తెలియజేసారు. ఈ క్రమంలో ద్వాపర యుగంలో శ్రీకృష్ణుడు సంచరించిన పుణ్య ప్రదేశాలు సప్త మోక్ష ధామాలుగా విరాజిల్లుతున్నాయి. హిందువుగా పుట్టిన ప్రతి ఒక్కరు శ్రీకృష్ణుడు సంచరించిన ఈ 7 క్షేత్రాలు దర్శించాలని పురాణాలు చెబుతున్నాయి. శ్రీకృష్ణుడు నడయాడిన పుణ్య ప్రదేశాలు నేటి మోక్ష ధామాలుశ్రీకృష్ణుడు తాను జన్మించిన దగ్గర నుంచి అవతార పరిసమాప్తి చెందే వరకు సంచరించిన ప్రదేశాలు నేడు పుణ్య ధామాలుగా విరాజిల్లుతున్నాయి. ఆ వివరాలు చూద్దాం.

**శ్రీకృష్ణ జన్మభూమి, మథుర (ఉత్తరప్రదేశ్)**

శ్రీకృష్ణుడు జన్మించిన పవిత్ర ప్రదేశం మథుర. ఉత్తరప్రదేశ్?లో వెలసి ఉన్న ఈ క్షేత్రం శ్రీకృష్ణుని జన్మస్థలంగా ప్రసిద్ధి చెందింది. యాదవ వంశానికి చెందిన కృష్ణుడు ఇక్కడే కంసుని చెరసాలలో దేవకీ వసుదేవులకు జన్మించాడని పురాణాలు చెబుతున్నాయి. ఇక్కడే శ్రీకృష్ణ జన్మస్థానంగా ప్రసిద్ధి చెందిన చెరసాలను చూడవచ్చు. మథురలో శ్రీ కృష్ణ జన్మభూమి మందిరం, ద్వాకాధీశ్ ఆలయం, బిర్లా మందిర్ దర్శనీయ స్థలాలు.

**ద్వారకాధీష్ ఆలయం, ద్వారక (గుజరాత్)**

శ్రీకృష్ణుడు తన రాజ్యమైన ద్వారకను నిర్మించుకున్న ప్రదేశమే ద్వారకా నగరం. ఇక్కడే ద్వారకాధీశుని ఆలయం వెలసి ఉంది. ఈ మందిరాన్ని 'జగత్ మందిర్' అని కూడా పిలుస్తారు. శ్రీకృష్ణుని మనవడైన 'వజ్రనాభుడు' ఈ ఆలయాన్ని నిర్మించాడని పురాణాలు చెబుతున్నాయి. గోమతి నది ఒడ్డున 5 అంతస్తులు, 72 స్తంభాలతో ఈ ఆలయం విరాజిల్లుతోంది. ద్వారకలో ప్రధాన ఆలయమైన జగత్ మందిరంతో పాటు, సముద్రంలో మునిగిపోయిన పాత ద్వారకను సూచించే 'బేట్ ద్వారక ను కూడా భక్తులు దర్శించుకుంటారు.

**బాంకే బిహారీ ఆలయం, బృందావనం (ఉత్తరప్రదేశ్)**

శ్రీకృష్ణుని బాల్య లీలలకు ప్రసిద్ధి చెందిన బృందావనంలో ఈ బాంకే బిహారీ ఆలయం ఆలయం ఉంది. ఇక్కడ కృష్ణుడని బాలుడిగా, ఠాకూర్ జీగా పూజిస్తారు. ఇక్కడ ఏడాదిలో ఒక్కసారి అక్షయ తృతీయ రోజున మాత్రమే భక్తులు బాలకృష్ణుడి పాదాలను దర్శించుకునే అవకాశం ఉంటుంది. రాధా వల్లభ ఆలయం, నిధివన్ ఇక్కడ దర్శనీయ స్థలాలు.

**గురువాయూర్ శ్రీకృష్ణ ఆలయం (కేరళ)**

గురువాయూర్?ను 'భూలోక వైకుంఠం' అని పిలుస్తారు. ద్వాపర యుగాంతంలో దేవగురువు బృహస్పతి, వాయుదేవుడు కలిసి ఇక్కడ శ్రీకృష్ణుని విగ్రహాన్ని ప్రతిష్ఠించినట్లుగా తెలుస్తోంది. ద్వాపర యుగంలో ఏర్పడిన ప్రళయంలో ద్వారకా నగరం మునిగినప్పుడు శ్రీకృష్ణుడే తన విగ్రహాన్ని తన శిష్యునికి ఇచ్చినట్లుగా తెలుస్తోంది. సముద్ర జలాలపై తేలియాడుతూ వస్తున్న శ్రీకృష్ణుని విగ్రహాన్ని బృహస్పతి, వాయుదేవుడు ప్రతిష్ఠించినందున క్షేత్రానికి గురువాయూర్ అని పేరు వచ్చింది.

**ఉడిపి శ్రీకృష్ణ మఠం (కర్ణాటక)**

ఉడిపి శ్రీ కృష్ణ మఠం ఉడిపిలోని అత్యంత ప్రసిద్ధ పుణ్యక్షేత్రం. 13వ శతాబ్దంలో ద్వైత సిద్ధాంత కర్త అయిన శ్రీ మాధవాచార్యులు దీనిని స్థాపించారు. ఇక్కడ శ్రీకృష్ణుని ఒక చిన్న నవగ్రహ కిటికీ ద్వారా దర్శించుకోవడం ఒక ప్రత్యేక ఆచారం. ఇక్కడే ద్వాపర యుగంలో శ్రీకృష్ణుని విగ్రహాన్ని రుక్మిణి దేవి పూజించిందని నమ్ముతారు.

**పూరీ జగన్నాథ ఆలయం (ఒడిశా)**

శ్రీకృష్ణుడు తన సోదరుడు బలరాముడు, సోదరి సుభద్రలతో కలిసి కొలువైన అతి ప్రాచీనమైన మరియు ప్రసిద్ధ ఆలయం. ఆషాఢమాసంలో ఇక్కడ జరిగే పూరి జగన్నాథ్ రథయాత్ర ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది.

**ఇస్కాన్ ఆలయాలు**

ప్రపంచవ్యాప్తంగా శ్రీకృష్ణ భక్తిని వ్యాప్తి చేసిన ఇస్కాన్ సంస్థకు చెందిన ఆలయాలు దేశంలోని అన్ని ప్రధాన నగరాల్లో ఉన్నాయి. ఈ ఆలయాలన్నీ ప్రసిద్ధి చెందిన శ్రీకృష్ణ క్షేత్రాలుగా విరాజిల్లుతున్నాయి. ప్రపంచ ప్రసిద్ధి చెందిన ఇస్కాన్ సంస్థ ద్వారా నిర్మించిన శ్రీకృష్ణుని ఆలయాల్లో విగ్రహాలు పాలరాతితో, జీవకళ ఉట్టిపడేలా ఉండడం విశేషం.శ్రీకృష్ణ మోక్ష ధామాలుగా విరాజిల్లుతున్న ఈ క్షేత్రాల దర్శనం మోక్షకారమని విశ్వాసం. జైశ్రీకృష్ణ!ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసిం

# అందరూ సమానమే అని చాటిచెప్పే 'మేల్‌మరువత్తూర్ ఆది పరాశక్తి క్షేత్రం'- నెలసరి సమయంలోనూ అమ్మవారిని పూజించొచ్చు!



సృష్టికి మూలం ఆది పరాశక్తి. ఈ తల్లి దృష్టిలో అందరూ సమానమే! కులమత భేదాలు, స్త్రీ పురుష లింగ, వయో భేదాలు లేకుండా అందరినీ సమదృష్టితో ఆదరించే కరుణామయి. ఈ వాస్తవాన్ని అందరికీ చాటి చెప్పాలనే స్ఫూర్తితో రూపుదిద్దుకున్న ఆలయమే మేల్ మరువత్తూర్ ఆది పరాశక్తి క్షేత్రం. ఎరుపు రంగు వస్త్రాలు ధరించి, నిరంతరం 'ఓం శక్తి' అంటూ అమ్మవారిని ధ్యానించే భక్తులతో ఎల్లప్పుడూ కిటకిటలాడుతుండే ఈ ఆలయ విశేషాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

మేల్ మరువత్తూర్ ఆది పరాశక్తి క్షేత్రం ఎక్కడుంది?తమిళనాడు రాష్ట్రంలోని చెంగల్పట్టు జిల్లాలో మేల్ మరువత్తూర్ క్షేత్రం ఉంది. ఈ క్షేత్రంలో వెలసిన ఆది పరాశక్తి పీఠాన్ని బంగారు అడిగళార్ అనే స్వామిజి నిర్మించినట్లుగా ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది. ఒకానొకప్పుడు ఈ క్షేత్రంలో 21 మంది సిద్ధపురుషులు జీవసమాధి పొందారట! అందుకే ఈ క్షేత్రానికి సిద్ధర్ క్షేత్రమని పేరు వచ్చింది.

**స్వయంభువుగా కొలువైన పరాశక్తి**

మేల్ మరువత్తూర్ సిద్ధర్ క్షేత్రంలో ఆది పరాశక్తి సహస్రదళ పద్మంపై కొలువుదీరి భక్తులను అనుగ్రహిస్తోంది. భక్తుల సకల మనోభీష్టాలు నెరవేర్చడంతో పాటు ఆత్మజ్ఞానాన్ని కూడా ప్రసాదించే ఈ తల్లి కులమత భేదాలకు అతీతంగా అందరినీ సమానంగా అనుగ్రహిస్తుంది. దుర్గ, పార్వతి, సరస్వతి, మహాలక్ష్మి రూపాల్లో జగన్మాత పూజలందుకుంటున్న ఈ క్షేత్రంలో ఆదిపరాశక్తి స్వయంభువుగా కొలువై ఉండడం విశేషం.

**ఆలయ స్థల పురాణం**

ప్రస్తుతం ఆలయం ఉన్న ప్రదేశంలో ఒకప్పుడు పెద్ద వేప చెట్టు ఉండేది. కొన్ని రోజులకు వేప చెట్టు నుంచి పాలు కారుతుండేవి. స్థానికులు కొంతమంది ఆ పాలను రుచి చూస్తే అవి తియ్యగా ఉన్నాయి. అంతేకాదు ఆ పాలు సేవించిన వారికి దీర్ఘకాలిక అనారోగ్యాలు సైతం నయమయ్యాయంట! ఈ విషయం చుట్టుపక్కల ప్రాంతాలకు కూడా వ్యాపించడంతో భక్తులు తండోపతండాలుగా రావడం మొదలు పెట్టారు. వచ్చిన భక్తులు ఈ వేపచెట్టు పాలను తీర్థంగా స్వీకరిస్తూ, వేపచెట్టును పూజించడం మొదలు పెట్టారు.

**తుఫానుకు కూలిన వేపచెట్టు**

కొంతకాలానికి ఒక భయంకరమైన తుఫాను వచ్చి ఈ భారీ వేప చెట్టు వేళ్లతో సహా పెకిలించు కుని రావడంతో ఆ చెట్టుకింద భూగర్భంలో ఉన్న అమ్మవారి విగ్రహం బయట పడిందట!

**బంగారు అడిగళార్**

ఆ సమయంలో ఆ ప్రాంతంలో లెక్కల టీచర్?గా పనిచేస్తున్న బంగారు అడిగళార్ అనే వ్యక్తి దేవి రూపాన్ని ఆది పరాశక్తిగా గుర్తించి, ప్రతిష్ఠించి ఆరాధించి శాస్త్రోక్తంగా పీఠాన్ని స్థాపించి పూజలు ప్రారంభించారు. అప్పటి నుంచి భక్తులు దేవిని ఆరాధించడంతోపాటు బంగారు అడిగళార్?ను 'బంగారు అమ్మ' అని పిలుస్తూ భక్తితో సేవించసాగారు.

**ఆలయ విశేషాలు**

మేల్ మరువత్తూర్ సిద్ధర్ క్షేత్రంలో వెలసిన ఆది పరాశక్తి ధ్యానానికి ప్రతీక. జగన్మాత జ్ఞానముద్రతో దర్శనమిచ్చే ఈ ఆలయ ప్రాంగణంలో నవగ్రహాల స్థానంలో సప్తకన్నియర్ పేరుతో పరాశక్తి పరివార దేవతలైన సప్తమాతృకల ఆలయం ఉంటుంది. ఇక్కడ ఆది పరాశక్తి స్వయంభువు అయినా, గణపతి స్థపతి తయారు చేసిన దేవి విగ్రహాన్ని కూడా భక్తులు దర్శించుకుంటారు.

**అందరికీ ఒకటే దర్శనం**

అమ్మవారి సమక్షంలో అందరూ సమానమే అని తెలపడానికి ఈ ఆలయంలో అందరికీ సర్వదర్శనమే ఉంటుంది. అలాగే కులమతాలతో సంబంధం లేకుండా ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు అమ్మవారిని పూజించుకోవచ్చు.

**నెలసరి సమయంలోను పూజించవచ్చు**

సాధారణంగా మహిళలు నెలసరి సమయంలో దేవతారాధనకు, పూజకు దూరంగా ఉండటం సాధారణం. కానీ ఈ ఆలయంలో మహిళలు అమ్మవారిని నెలసరి సమయంలో కూడా పూజించవచ్చు.

**పూజోత్సవాలు**

మేల్ మరువత్తూర్ సిద్ధర్ ఆది పరాశక్తి ఆలయంలో ప్రతిరోజూ అభిషేకం, అర్చనలు జరుగుతాయి. ప్రతి మంగళవారం, అమావాస్య , పౌర్ణమి తిథుల్లో ప్రత్యేక పూజలు జరుగుతాయి.

**నిత్యాన్నదానం**

ఆలయ ప్రాంగణంలో ప్రతిరోజూ నిత్యాన్నదానం జరుగుతుంది. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు ఇక్కడ అన్నప్రసాదాన్ని స్వీకరిస్తారు. అంతేకాదు ఈ దేవస్థానం ట్రస్టు తరపున ఉచిత వైద్య సేవలు, విద్యా సేవలు నిర్వహిస్తున్నారు. మహిళలకు వృత్తి విద్యల్లో శిక్షణ తరగతులు కూడా నిర్వహిస్తున్నారు.

**ఇరుముడి దీక్ష**

స్త్రీ పురుష భేదం లేకుండా ఎరుపు వస్త్రాలు ధరించి, శక్తి మాల దీక్షాధారణతో సమర్పించే ఇరుముడి ఉత్సవం చూసి తీరాల్సిందే!


**ఎలా చేరుకోవాలి?**

చెన్నై నుంచి చెంగల్పట్టు మార్గంలో ఉండే ఈ ఆలయానికి చేరుకోవడానికి మేల్ మరువత్తూర్ రైల్వే నుంచి ప్రైవేటు వాహనాల్లో చేరుకోవచ్చు. దర్శించినంత మాత్రాన్నే అభీష్టాలు నెరవేర్చే మేల్ మరువత్తూర్ ఆది పరాశక్తి క్షేత్రాన్ని మనం కూడా దర్శించి తరిద్దాం.

**ఓం శ్రీ మాత్రే నమః**

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం

# "స్కూల్ టైం" పిల్లల్లోనూ కనిపించని ఒత్తిడి - పేరెంట్స్ బాధ్యతలు తెలుసుకోవాల్సిందే



ఒత్తిడి అనేది కేవలం పెద్దవాళ్లనే కాదు, పిల్లలను కూడా వేధిస్తోన్న మానసిక సమస్య. ఈ రోజుల్లో స్కూల్?కు వెళ్లే పిల్లలు కూడా వివిధ కారణాల వల్ల ఒత్తిడికి లోనవుతున్నారు. ఈ సమస్యను ముందుగానే గుర్తించి తగిన పరిష్కారం చూపాలంటున్నారు నిపుణులు. లేదంటే, ఇది వారి ఎదుగుదల పైనే ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదకరమని హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలో పిల్లల్లో ఒత్తిడి దరి చేరకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఇప్పుడు తెలుసుకుందాం! ఆటల ాడిస్తున్నారా? : మారుతోన్న జీవనశైలిలో భాగంగా చాలామంది పిల్లలకు బయటకు వెళ్లి ఆటలాడుకునే సమయం, వెసులుబాటు దొరకడం లేదు. ఎప్పుడు చూసినా చదువు/ హోమ్?వర్క్, ట్యూషన్ల అంవయస్సు పెరిగే కొద్దీ వేధించే చర్మ సమస్యలు టూ బిజీ బిజీగా గడిపేస్తున్నారు. ఇక సండే లేదా హాలిడే వచ్చినా, కాస్త ఖాళీ సమయం దొరికినా చాలా మంది మొబైల్ ఫోన్?లోనే ఆటలు ఆడేస్తూ దాన్నే ప్రపంచం అనుకుంటున్నారు. ఈ అలవాట్లే పిల్లల్లో ఒత్తిడికి ప్రధాన కారణమని నిపుణులు చెబుతున్నారు. అందుకే, రోజూ సాయంత్రం ఓ గంట సేపు పిల్లలతో ఆటలాడించడం మంచిదని సూచిస్తున్నారు. తద్వారా వారిలో ఎండార్ఫిన్లు విడుదలవుతా యట. ఇవి ఒత్తిడిని దూరం చేసి సంతోషంగా ఉండేలా చేస్తాయి. అలాగే, ఇవి సహజ సిద్ధ నొప్పి నివారిణులుగానూ పనిచేస్తాయి. ఇలా ఆటలతో పాటు డ్యాన్సింగ్, రన్నింగ్, సైక్లింగ్ వంటి వాటిని వారి జీవనశైలిలో భాగం చేస్తే సానుకూల ఫలితం ఉంటుంది.

వయస్సు పెరిగే కొద్దీ వేధించే చర్మ సమస్యలు – ఇలా చేస్తే సహజంగా తగ్గించుకోవచ్చుట!

ప్రేమతో హత్తుకోండి : పిల్లల మనసును బాగా అర్థం చేసుకోవాల్సింది పేరెంట్స్! అయితే, కొంతమంది తమ పనుల్లో బిజీగా ఉండడం వల్లో లేదంటే వారిని భయపెట్టాలనో, స్నేహపూర్వకంగా ఉవయస్సు పెరిగే కొద్దీ వేధించే చర్మ సమస్యలు ఒదరు. ఇలా పేరెంట్స్ దూరం పెట్టడం వల్ల కూడా పిల్లలు ఒంటరిగా ఫీలై ఒత్తిడికి లోనయ్యే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. చిన్నారుల్లో ఇలాంటి భావన రాకూడదంటే వారిని రోజుకోసారి ప్రేమగా దగ్గరగా తీసుకుని గుండెలకు హత్తుకోవాలంటున్నారు. ఫలితంగా, వారిలో ఒత్తిడి తగ్గుతుందట. అంతేకాదు, పేరెంట్స్ పిల్లలతో ఇలా ప్రేమగా మెలగడం వల్ల వారిలో ఆత్మవిశ్వాసం కూడా పెరుగుతుంది.

ఆహారంలో ఇవి : ఒత్తిడిని అధిగమించడంలో ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది. ఈ క్రమంలో పాలు, పాల పదార్థాలు, అరటిపండ్లు, నట్స్ పిల్లల రోజువారీ ఆహారంలో భాగం చేయాలంటున్నారు నిపుణులు. ఇవి సెరటోనిన్ స్థాయిల్ని పెంచి, ఒత్తిడిని దూరం చేస్తాయని చెబుతున్నారు. కొంతమంది పిల్లలు చాక్లెట్, స్వీట్స్?ను ఎక్కువగా ఇష్టపడతారు. అయితే, వీటికి బదులుగా డార్క్? చాక్లెట్ ఇస్తే మంచిదట. అలాగే, తీపి తినాలన్న కోరికా తీరుతుంది.ఓ ప్రశంస : పిల్లలను అతి గారాబం చేయడం వల్ల చెప్పిన మాట వినరని, తద్వారా భవిష్యత్తులో వారు చేయి దాటిపోతారని చాలామంది పేరెంట్స్ భయపడుతుంటారు. దీనివల్ల తమ పిల్లలతో సీరియస్?గా ఉంటారు. అయితే, అన్ని సందర్భాల్లో పిల్లలతో ఇలా వ్యవహరించడం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా, ఇప్పటికే ఒత్తిడి ఎదుర్కొంటున్న పిల్లలతో ఇలా సీరియస్?గా ఉంటే వారు మానసికంగా మరింత కుంగిపోయే ప్రమాదం ఉంటుందని హెచ్చరిస్తున్నారు. అందుకే, ఇలాంటి పిల్లల్ని సాధారణ స్థితికి తీసుకురావాలంటే ప్రశంసను మించింది లేదట. ఈ నేపథ్యంలో చిన్నారులు చేసే చిన్న చిన్న ప్రయత్నాలను అభినందించడం వల్ల వారిలో ఒత్తిడి క్రమంగా తగ్గి, ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. ఇందుకు ప్రశాంతతను అందించే డొపమైన్ స్థాయిలు పిల్లల్లో పెరగడమే కారణమట!మ్యూజిక్?తో మ్యాజిక్ : పిల్లల్లో ఒత్తిడి, ఆందోళనల్ని దూరం చేయడానికి కొందరు పేరెంట్స్ వివిధ రకాల థెరపీలు ఇప్పిస్తుంటారు. అయితే, వీటిలోనూ మ్యూజిక్ థెరపీ ఒత్తిడిని దూరం చేయడంలో మ్యాజిక్?లా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఈ థెరపీ వల్ల భావోద్వేగాలు అదుపులో ఉండడంతో పాటు పిల్లలు తమ భావాల్ని కూడా ధైర్యంగా బయటపెట్టగలుగుతారని పేర్కొంటున్నారు. తద్వారా వారు ఒత్తిడికి లోనవడానికి గల కారణాలేంటో తెలుసుకోవచ్చు. వాటిని దూరం చేస్తే పిల్లలు హ్యాపీగా ఉండగలుగుతారట.

# స్కోడా కోడియాక్ RS వచ్చేస్తోంది- బుకింగ్‌లు ఎప్పటి నుంచంటే?




భారత మార్కెట్లోకి "స్కోడా కోడియాక్ =ూ" త్వరలో అడుగుపెట్టనుంది. అంతకంటే ముందు, ఈ పర్‌ఫార్మెన్స్ ాఖుం బుకింగ్‌లు జూన్ 22, 2026 నుంచి ప్రారంభం కానున్నాయి. దేశంలో చెక్ కార్ల తయారీ సంస్థ నుంచి వస్తున్న తొలి =ూ-బ్యాడ్జ్ ాఖుం ఇదే కావడం విశేషం.మొదటి బ్యాచ్‌లో ఈ ాఖుంకి చెందిన కేవలం 50 యూనిట్లను మాత్రమే మార్కెట్లోకి తీసుకురానున్నారు. స్కోడా కోడియాక్‌కు చెందిన ఈ పర్‌ఫార్మెన్స్-ఓరియెంటెడ్ వెర్షన్‌లో "స్కోడా ఆక్టేవియా =ూ"లో ఉండే 2.0-లీటర్ ూ× టర్బో-పెట్రోల్ ఇంజిన్‌నే వాడనున్నారు. స్కోడా ఆక్టేవియా =ూ కూడా ఈ ఏడాది చివర్లో భారత్‌కు రెండో అలాట్‌మెంట్ కింద తిరిగి వస్తుందని భావిస్తున్నారు.స్కోడా కోడియాక్ =ూ డిజైన్: డిజైన్ పరంగా చూస్తే, కొత్త "కోడియాక్ =ూ" స్టాండర్డ్ మోడల్ కంటే విభిన్నంగా, మరింత అగ్రెసివ్ లుక్?లో ఉంటుంది. ఇందులో కొత్తగా డిజైన్ చేసిన బంపర్లు, గ్లాస్-బ్లాక్ ఎక్స్‌టీరియర్ యాక్సెంట్లు, =ూ-కోసం ప్రత్యేకంగా రూపొందించిన పెద్ద అల్లాయ్ వీల్స్, వెనుక భాగంలో ట్విన్-ఎగ్జాస్ట్ సెటప్ ఉపయోగించారు.స్కోడా కోడియాక్ =ూ ఇంజిన్: ఈ కారులో కంపెనీకి చెందిన సుపరిచితమైన 2.0-లీటర్ ూ× టర్బో-పెట్రోల్ ఇంజిన్‌ను అమర్చారు. ఇదే ఇంజిన్ "స్కోడా ఆక్టేవియా =ూ"లో కూడా ఉంటుంది. ఈ 4-సిలిండర్ ఇంజిన్ 261 ఎప్త్రజూ పవర్, 400 చీఎ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇది ప్రస్తుతం భారతదేశంలో అటర్బో-పెట్రోల్ ఇంజిన్‌ను అమర్చారు. ఇదే టర్బో-పెట్రోల్ ఇంజిన్‌ను అమర్చారు. ఇదే మ్ముడవుతున్న స్టాండర్డ్ స్కోడా కోడియాక్‌తో పోలిస్తే 60 ఎప్త్రజూ అదనపు పవర్, 80 చీఎ అదనపు టార్క్‌ను అందిస్తుంది. ఈ కారులో 7-స్పీడ్ ఙూ+ ఆటోమేటిక్ గేర్‌బాక్స్ ఉపయోగించారు. ఇది నాలుగు చక్రాలకు పవర్?ను అందిస్తుంది. ఈ కారు 0 నుంచి 100 వేగాన్ని 6.3 సెకన్లలో అందుకుంటుందని, దీని టాప్ స్పీడ్ 231 ఎిఎజూప్త్ర అని స్కోడా ఆటో చెబుతోంది.

స్కోడా కోడియాక్ =ూ ధర: స్కోడా ఆటో ఇండియా ఇటీవలే తన అప్‌డేటెడ్ కోడియాక్‌ను విడుదల చేసింది. దీని ధర రూ. 46.99 లక్షల (ఎక్స్-షోరూమ్) వరకు ఉంది. మెరుగైన పనితీరును అందించే హార్డ్‌వేర్, =ూ-స్పెసిఫిక్ అప్‌డేట్‌లను పరిగణనలోకి తీసుకుంటే, "స్కోడా కోడియాక్ =ూ"ను కేవలం ఒకే ఒక 'ఫుల్లీ లోడెడ్' (అన్ని ఫీచర్లతో కూడిన) వేరియంట్?గా విడుదల చేసే అవకాశం ఉంది. దీని ధర దాదాపు రూ. 55 లక్షల (ఎక్స్-షోరూమ్)గా ఉండొచ్చు. కాగా, "ఆక్టేవియా =ూ"ను అక్టోబర్ 2025లో రూ. 49.99 లక్షల (ఎక్స్-షోరూమ్) ధరతో విడుదల చేశారు.


HAPPY BIRTHDAY
SYED ABBU BAKER
HUSSAIN ANNA


I WISH YOU
MANY MANY
HAPPY
RETURNS OF
THE DAY
ANNA

# ఐపీఎల్ 2027 సీజన్‌ను ముందుకు జరిపే ఛాన్స్

**మార్చి 10 నుంచి మే 15 వరకు ముగింపు**

**అవకాశాలు పరిశీలిస్తున్న బిసిసిఐ**

**ముంబై,జూన్ 18:** వచ్చే ఐపీఎల్ సీజన్‌కు సంబంధించి కీలక విషయాలను బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా వెల్లడించారు. ఐపీఎల్ 2027 సీజన్‌ను మార్చి 10 నుంచి మే 15 వరకు నిర్వహించేందుకు ఉన్న అవకాశాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా మ్యాచుల సంఖ్య పెంపు విషయంలో ప్రస్తుతం ఎలాంటి చర్చ జరగలేదని పేర్కొన్నారు. తాజా ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. ఎండల తీవ్రత వల్ల ఐపీఎల్ 20వ సీజన్‌ను ఇంకాస్త ముందుగా నిర్వహించాలని భావిస్తున్నట్లు తెలిపారు. 'ఈ సంవత్సరం ఐపీఎల్ సీజన్ మార్చి 28 నుంచి మొదలై మే 31న ముగిసింది. మే 15 తర్వాత టోర్నీ కీలక దశకు చేరుకుంది. ఇలాంటప్పుడు పలుచోట్ల వర్షాలు పడే అవకాశమూ ఉంది. ఇక ఎండల తీవ్రత కూడా కొన్ని ప్రాంతాల్లో ఆందోళన కలిగించే అంశమే. ఇటు ప్లేయర్లతోపాటు అటు ప్రేక్షకులూ ఆటను ఆస్వాదించేందుకు ఇబ్బంది అవుతుంది. ఈక్రమంలో ఐపీఎల్ గవర్నింగ్ బాడీతో బీసీసీఐ చర్చలు జరుపుతోంది. లీగ్‌ను ఇంకాస్త ముందుగానే ప్రారంభిస్తే ఎలా ఉంటుందనే ఆలోచన చేస్తున్నాం. వచ్చే సీజన్ కోసం మార్చి 10 నుంచి మే 15 వరకు విండోను ఉంచాం. ప్లేఆఫ్స్, ఫైనల్‌కు వాతావరణం వల్ల ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలనేదే మా ఉద్దేశం. ఎండల తీవ్రత గురించి మాకు అభిమానుల నుంచి చాలా ఫిర్యాదులు వచ్చాయి. ఇటు ఆటగాళ్లూ ఇబ్బందులు పడ్డారు. కాబట్టి వారందరికీ మంచి వాతావరణం అందించాల్సిన బాధ్యత మాపై ఉందని సైకియా తెలిపారు. ఇకపోతే ఇప్పటికిప్పుడు మ్యాచుల సంఖ్య పెంపు విషయంలో నిర్ణయం తీసుకోలేం. చాలా అంశాలను పరిశీలించాల్సి ఉంటుంది. వివిధ దేశాల నుంచి ఆటగాళ్లు వస్తారు. దీనికోసం దాదాపు రెండు నెలల పాటు షెడ్యూల్‌ను కేటాయించాల్సి ఉంటుంది. కొందరు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండటం కష్టమవుతోంది. ఇతర దేశాలకూ ద్వైపాక్షిక సిరీస్‌లూ ఉంటాయి. మ్యాచుల సంఖ్యను 74 నుంచి 94కు పెంచడంపై చర్చ జరగలేదు. భవిష్యత్తులో ఏం జరుగుతు






# వైభవ్ సూర్యవంశీకి బిసిసిఐ ఆఫర్

**- తల్లిదండ్రులతో ఇంగ్లడ్ పర్యటనకు అనుమతి**

**ముంబై,జూన్ 18:** భారత క్రికెట్‌లో నయా సంచలనంగా ఎదుగుతున్న వైభవ్ సూర్యవంశీకి భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) ప్రత్యేక వెసులుబాటు కల్పించింది. ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనలకు ఎంపికైన ఈ యువ బ్యాటర్‌తో పాటు అతడి తల్లిదండ్రులనూ అనుమంతించింది. వారి ప్రయాణ, వసతి ఖర్చులన్నింటినీ తామే భరిస్తామని బీసీసీఐ స్పష్టం చేసింది. ఈ విషయాన్ని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా ధ్రువీకరించారు. కేవలం 15 ఏళ్ల వయసులోనే జాతీయ జట్టులో చోటు దక్కించుకున్న వైభవ్.. సీనియర్ ఆటగాళ్ల మధ్య సౌకర్యంగా ఉండేందుకే ఈ నిర్ణయం తీసుకున్నామ న్నారు. 'జాతీయ జట్టులో 14-15 ఏళ్ల ఆటగాడు ఉండటం చాలా అరుదు. గతంలో సచిన్ టెండూల్కర్ లాంటి ఆటగాడు చిన్న వయసులోనే భారత జట్టులోకి వచ్చాడు. ఇప్పుడు వైభవ్ కూడా అలాంటి ప్రత్యేక పరిస్థితుల్లో ఉన్నాడు. అక్కడి కొత్త వాతావరణ పరిస్థితులకు అతడు అలవాటుపడేందుకు తల్లిదండ్రుల సాన్నిహిత్యం ఉపయోగపడుతుంది' అని సైకియా వివరించారు. ఐపీఎల్ సీజన్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన వైభవ్.. 776 పరుగులతో ఆరెంజ్ క్యాప్ సొంతం చేసుకున్నాడు. అంతేకాకుండా 237కు పైగా స్ట్రైక్‌రేట్‌తో బ్యాటింగ్ చేసి మోస్ట్ వ్యాల్యూబుల్ ప్లేయర్, ఎమర్జింగ్ ప్లేయర్ అవార్డులనూ సొంతం చేసుకున్నాడీ చిచ్చర పిడుగు. అతడి అద్భుత ఆటతీరును గుర్తించిన బీసీసీఐ.. భారత టీ20 జట్టులో అవకాశం కల్పించింది. కాగా.. దీనికంటే ముందు శ్రీలంకలో ప్రస్తుతం జరుగుతున్న ముక్కోణపు వన్డే సిరీస్‌లో భారత్-ఏ తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్నాడు వైభవ్.

# వన్డే ప్రపంచ కప్‌లో ఇషాన్‌కు చోటు ఖాయం

**- సునీల్ గవాస్కర్ ఆశాభావం**

**ముంబై,జూన్ 18:** సౌతాఫ్రికా వేదికగా జరిగే 2027 వన్డే ప్రపంచ కప్ జట్టులో ఇషాన్ కిషన్ కచ్చితంగా చోటు దక్కించుకుంటాడని భారత మాజీ కెప్టెన్ సునీల్ గవాస్కర్ అభిప్రాయపడ్డారు. ఇషాన్‌ను ఇప్పుడు జట్టు నుంచి తప్పించడం దాదాపు అసాధ్యమని పేర్కొన్నారు. ప్రపంచ కప్‌నకు ఎంపిక కావడానికి ఇప్పటికే సరిపడా ప్రదర్శనను అతను చేశాడని చెప్పారు. 'ఇషాన్ కిషన్‌కు ఇప్పటికే దక్షిణాఫ్రికా వీసా వచ్చి ఉంటుందని నాకనిపిస్తోంది. అతడిని జట్టు నుంచి తప్పించాలంటే మరో ఆటగాడు అద్భుతమైన ప్రదర్శన చేయాల్సిందే. టీ20 ఫార్మాట్‌లో అతడు జట్టుకు ఎంతో కీలకమైన ఆటగాడు. పైగా చాలా బాగా బ్యాటింగ్ చేస్తున్నాడు. షాట్లు అద్భుతంగా ఆడుతున్నాడు. డిఫెన్స్ కూడా బాగుంది. బంతి షార్ట్‌గా వస్తే.. వెంటనే వెనక్కి జరిగి సిక్సర్లు కొడతాడు. గత ఏడాదిన్నర కాలంలో ఇషాన్ సంపూర్ణ ఆటగాడిగా మారాడు' అని గవాస్కర్ ప్రశంసలు కురిపించారు. ఇంగ్లాండ్ మాజీ స్పిన్నర్ గ్రేమ్ స్వాన్ కూడా ఇషాన్ బ్యాటింగ్‌కు ఫిదా అయ్యాడు. అతడు నిజమైన టీమ్ మ్యాన్. మూడో స్థానంలో బ్యాటింగ్ చేయమని అడిగితే మొదటి మ్యాచ్‌లోలాగే విలువైన ఇన్నింగ్స్ ఆడతాడు. రెండో వన్డేలో నాలుగో స్థానంలో బ్యాటింగ్ చేస్తూ అద్భుతమైన దూకుడు ప్రదర్శించాడు. భారత జట్టు జెర్సీ ధరించి ఆడుతున్నంత కాలం ఏ స్థానంలో బ్యాటింగ్ చేస్తున్నాడనే దానితో సంబంధం ఉండదు. అది చాలా మంచి విషయం. ఎక్స్‌ట్రా కవర్ మీదుగా



అతను కొట్టిన షాట్లు నాకు ఎంతగానో నచ్చాయని గ్రేమ్ స్వాన్ పేర్కొన్నాడు. అఎ÷-గానిస్థాన్‌తో జరిగిన రెండో వన్డేలో ఇషాన్ 79 బంతుల్లో 125 పరుగులు చేశాడు. అర్ధ శతకానికి 52 బంతులు తీసుకున్న అతను.. తర్వాత రెచ్చిపోయాడు. మరో 19 బంతులకే సెంచరీ మార్కును అందుకున్నాడు.

# బీహార్‌లో మరో చిచ్చర పిడుగు

**● క్రికెట్‌లో అద్భుతంగా రాణించిన అక్షరగుప్తా**



**పాట్నా,జూన్ 18:** వైభవ్ సూర్యవంశీ 13 ఏళ్లకే ఐపీఎల్ కాంట్రాక్ట్ దక్కించుకుని క్రికెట్ ప్రపంచాన్ని ఆశ్చర్యానికి గురిచేశాడు. బిహార్‌కు చెందిన ఈ కుర్రాడు రాజస్థాన్ రాయల్స్ తరఫున గత రెండు సీజన్లలో పరుగుల వరద పారించి ఎన్నో రికార్డులు బ్రేక్ చేశాడు. ఈ ప్రదర్శనతో భారత టీ20 జట్టులోనూ చోటు సంపాదించుకున్నాడు. ఇప్పుడు అదే రాష్ట్రం నుంచి మరో టీనేజీ సంచలనం వెలుగులోకి వచ్చింది. అక్షర గుప్తా అనే అమ్మాయి ఓ మ్యాచ్‌లో 126 బంతుల్లోనే 242.86 స్ట్రయిక్ రేట్‌తో 306 పరుగులు చేసి అజేయంగా నిలిచింది. 16 బంతుల్లోనే హాఫ్ సెంచరీ, 34 బంతుల్లో సెంచరీ చేసింది. మొత్తం 55 ఫోర్లు, ఎనిమిది సిక్సర్లు బాది వార్తల్లో నిలిచింది. బిహార్ క్రికెట్ అసోసియేషన్ మహిళల అండర్-19 వన్డే ట్రోఫీ టోర్నమెంట్‌లో అక్షర గుప్తా ఈ సంచలన ఇన్నింగ్స్ నమోదు చేసింది. 15 ఏళ్ల అక్షర తూర్పు చంపారన్ జిల్లా రక్సాల్ అనే పట్టణంలో పుట్టి పెరిగింది. 14 ఏళ్ల వయసులోనే అండర్-19 మహిళల జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించింది. బిహార్ తరఫున రెండేళ్ల వ్యవధిలో వరుసగా నాలుగు బీసీసీఐ మహిళా టోర్నమెంట్లు ఆడిన తొలి మహిళా క్రికెటర్‌గా నిలిచింది. సంచలన ఇన్నింగ్స్ ఆడిన అక్షరకు బిహార్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు హర్షవర్ధన్ అభినందనలు తెలిపారు. బిహార్ మహిళా క్రికెటర్లు తమ ప్రదర్శనల ద్వారా రాష్ట్రానికి నిరంతరం కీర్తిని తెస్తున్నారని పేర్కొన్నారు. క్రీడాకారులకు మెరుగైన అవకాశాలు కల్పించేందుకు బీసీఏ నిరంతరం కృషి చేస్తోందని, ఇలాంటి ఇన్నింగ్స్‌లు యువ క్రికెటర్లకు స్ఫూర్తినిస్తాయన్నారు.

# టీజీ20 లీగ్‌కు ప్రచారం..


**● సిరాజ్, తిలక్ వర్మ, విజయ్ దేవరకొండకు నోటీసులు..!**



భారత క్రికెటర్లు సిరాజ్, తిలక్ వర్మ, సినీ హీరో విజయ్ దేవరకొండకు తెలంగాణ క్రికెట్ సంఘం నోటీసులు పంపింది. హైదరాబాద్ క్రికెట్ సంఘం నిర్వహించ తలపెట్టిన తెలంగాణ టీ20 లీగ్(టీజీ20)కు ప్రచారం కల్పిస్తున్నారనే ఆరోపణలతో వీరికి లీగల్ నోటీసులు జారీ చేసింది. క్రికెటర్లతో పాటు పలువురు సినీ తారలకు నోటీసులు వంపామని టీసీఏ జనరల్ సెక్రటరీ గురవా రెడ్డి వెల్లడించాడు.భారత క్రికెట్ నియంత్రణ మండలి అనుమతి లేని టీజీ20కి ప్రచారం చేయడం అక్రమమని పేర్కొన్న టీసీఏ చర్యలకు ఉపక్రమించింది. టీసీఏ నుంచి నోటీసులు అందుకున్న వారిలో క్రికెటర్లు సిరాజ్, తిలక్‌తో పాటు మాజీ ఆటగాడు అంబటి రాయుడు, టాలీవుడ్ హీరోలు విజయ్ దేవరకొండ, వెంకటేశ్ దగ్గుబాటిలు ఉన్నారు.

# ఫిఫా ప్రపంచకప్ 2026లో పోర్చుగల్ జట్టుకు ఊహించని షాక్

**● ఆధిక్యతను అడ్డుకున్న కాంగో జట్టు**



**న్యూఢిల్లీ,జూన్ 18:** ఫిఫా ప్రపంచకప్ 2026లో బలమైన పోర్చుగల్ జట్టుకు ఊహించని షాక్ తగిలింది. హ్యూస్టన్‌లోని ఎన్ఆర్జీ స్టేడియంలో జరిగిన గ్రూప్-కె మ్యాచ్‌లో డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో(డీఆర్ కాంగో) జట్టు 1-1తో పోర్చుగల్‌ను నిలువరించింది. మ్యాచ్‌పై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించినప్పటికీ, కాంగో పటిష్ఠ రక్షణ శ్రేణిని ఛేదించడంలో పోర్చుగల్ విఫలమైంది. మ్యాచ్ ప్రారంభమైన 6వ నిమిషంలోనే పోర్చుగల్ ఆటగాడు జోనో నెవ్స్ అద్భుతమైన ఫీల్డ్ గోల్‌తో జట్టుకు 1-0 ఆధిక్యాన్ని అందించాడు. అయితే, డిఫెండర్ విభాగాన్ని పటిష్ఠం చేసుకున్న కాంగో ఎదురుదాడికి దిగింది. ఈ క్రమంలో 44వ నిమిషంలో కాంగో స్టార్ యోనే విస్సా హెడర్ ద్వారా బంతిని నెట్‌లోకి పంపి స్కోరును 1-1తో సమం చేశాడు. రెండో అర్ధ భాగంలో పోర్చుగల్ బంతిని ఎక్కువసేపు తమ ఆధీనంలో ఉంచుకున్నప్పటికీ గోల్స్ చేయలేకపోయింది. ఈ మ్యాచ్ లో కాంగోపై గోల్‌తో పోర్చుగల్ యువ మిడ్‌ఫీల్డర్ జోవా నెవిస్ అరుదైన ఘనత సాధించాడు. ఫిఫా ప్రపంచకప్ చరిత్రలో గోల్ చేసిన మూడో అతి పిన్న వయస్కుడైన పోర్చుగీస్ ప్లేయర్‌గా నిలిచాడు. అతడు 21 ఏళ్ల 263 రోజుల వయసులో ఈ ఘనత సాధించాడు. అతడి కంటే ముందు ఈ జాబితాలో దిగ్గజం క్రిస్టియానో రొనాల్డో(2006), రామోస్ (2022) తొలి రెండు స్థానాల్లో ఉన్నారు. మరోవైపు పోర్చుగల్ స్టార్ స్ట్రైకర్ క్రిస్టియానో రొనాల్డో ఈ మ్యాచ్‌లో పూర్తిగా నిరాశపరిచాడు. కాంగో డిఫెండర్లు అతడిని గట్టిగా మార్క్ చేయడంతో రొనాల్డోకు గోల్ చేసే అవకాశాలు దక్కలేదు. ఈ పేలవ ప్రదర్శనపై రొనాల్డో సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ.. 'మేము అనుకున్న ఆరంభం ఇది కాదు. కానీ ఇక్కడితో అంతా అయిపోలేదు. తల ఎత్తి తదుపరి మ్యాచ్‌పై దృష్టి పెడతాం' అంటూ అభిమానుల్లో నమ్మకాన్ని నింపాడు. మరో మ్యాచ్‌లో ఇంగ్లండ్ శుభారంభం చేసింది. గ్రూప్-ఎల్‌లో జరిగిన ఉత్కంఠభరిత పోరులో క్రొయేషియాపై 4-2తో విజయం సాధించింది. స్టార్ స్ట్రైకర్ హ్యారీ కేన్ రెండు గోల్స్‌తో మెరిసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు.




## వెంకీ-కల్యాణ్ రామ్ మల్టీస్టారర్..

### అనిల్ రావిపూడి మార్క్ ఎంటర్‌టైనర్ గ్రాండ్ లాంచ్

టాలీవుడ్‌లో ఎంతో ఆసక్తి రేపుతున్న భారీ మల్టీస్టారర్ చిత్రానికి ఈరోజు అధికారికంగా అంకురార్పణ జరిగింది. విక్టరీ వెంకటేశ్, నందమూరి కల్యాణ్ రామ్ తొలిసారి కలిసి నటిస్తున్న ఈ చిత్రానికి సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్నారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ సినిమా పూజా కార్యక్రమానికి ప్రముఖ దర్శకుడు కె. రాఘవేంద్రరావు, నిర్మాత అల్లు అరవింద్ వంటి సినీ ప్రముఖులు హాజరై సందడి చేశారు. ఈ సినిమాలో కథానాయికల వివరాలను కూడా చిత్ర బృందం అధికారికంగా వెల్లడించింది. వెంకీ సరసన జాతీయ అవార్డు గ్రహీత కీర్తి సురేశ్ నటిస్తుండగా, కల్యాణ్ రామ్ సరసన టాలెంటెడ్ బ్యూటీ కృతి శెట్టి నటించనుంది. దగ్గుబాటి, నందమూరి హీరోల కలయికలో వస్తున్న ఈ ప్రాజెక్ట్‌పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి నిర్మిస్తున్న ఈ చిత్ర నిర్మాణంలో సురేష్ ప్రొడక్షన్స్, జీ స్టూడియోస్ సంస్థలు భాగస్వామ్యం వహిస్తున్నాయి. జాతీయ అవార్డు విజేత జి.వి. ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించి, చిత్రాన్ని 2027 సంక్రాంతి కానుకగా విడుదల చేసేందుకు నిర్మాతలు ప్లాన్ చేస్తున్నారు.

## విజయ్ కేవలం స్క్రీన్ హీరో మాత్రమే కాదు: సమంత ప్రశంసలు



తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నటుడు జోసెఫ్ విజయ్‌ను ప్రముఖ నటి సమంత రూత్ ప్రభు బుధవారం చెన్నైలో కలిశారు. విజయ్ కేవలం వెండితెరకే పరిమితమయ్యే కథానాయకుడు కాదని, అంతకుమించిన గొప్ప బాధ్యతలను నిర్వర్తించేందుకే ఆయన జన్మించారని ఈ సందర్భంగా ఆమె అభిప్రాయపడ్డారు. ఈ భేటీ అనంతరం ఆమె ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఒక భావోద్వేగపూరితమైన పోస్టును పంచుకున్నారు. "చెన్నైలో అడుగుపెట్టగానే ఈరోజు అనిర్వచనీయమైన ఆనందం కలిగింది. మన ముఖ్యమంత్రిని కలవబోతున్నానన్న ఆలోచన ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చింది. విజయ్ సార్ కేవలం వెండితెర హీరోగా మాత్రమే ఉండాల్సిన వ్యక్తి కాదని నాకు ఎప్పుడూ అనిపిస్తుండేది. ఆయనకున్న ప్రజాబలం, ప్రజలు ఆయన పట్ల చూపే ఆదరణ చూస్తుంటే, ఆయన ఇంకా ఉన్నత స్థాయికి చేరుకోవాల్సిన వ్యక్తి అని నా నమ్మకం" అని సమంత తన పోస్టులో పేర్కొన్నారు. అత్యున్నత స్థాయిలో ఉన్న సినీ కెరీర్‌ను వదులుకుని, ప్రజాక్షేత్రంలోకి అడుగుపెట్టడం సామాన్యమైన విషయం కాదని, అందుకు ఎంతో ధైర్యం కావాలని ఆమె కొనియాడారు. "అటువంటి సవాలును స్వీకరించే సాహసం కొందరికే ఉంటుంది. తనను నమ్మిన వారి అంచనాలను ఆయన కచ్చితంగా అధిగమిస్తారని నాకు పూర్తి నమ్మకం ఉంది" అని ఆమె తెలిపారు. ఈ నూతన ప్రయాణంలో విజయ్‌కు సంపూర్ణ శక్తి, వివేకం, ధైర్యం చేకూరాలని ఆమె ఆకాంక్షించారు. ఇటీవల జరిగిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ మొత్తం 234 స్థానాలకు గాను 108 సీట్లను సాధించి అతిపెద్ద పార్టీగా అవతరించింది. ఈ క్రమంలోనే ఆయన మే 10న ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. గతంలో 2016లో విడుదలైన 'తెరి' చిత్రంలో విజయ్, సమంత కలిసి నటించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం సమంత, నందిని రెడ్డి దర్శకత్వంలో 'మా ఇంటి బంగారం' అనే చిత్రంలో నటిస్తున్నారు.



## ఫేడౌట్ అనుకుంటే బౌన్స్ బ్యాక్..




టాలీవుడ్ లో హీరోయిన్ల కెరీర్ గ్రాఫ్ ఎప్పుడు ఎలా మారుతుందో అంచనా వేయడం చాలా కష్టం. ఒకట్రెండు ఫ్లాపులు పడినా లేదా కాస్త గ్యాప్ వచ్చినా ఇక ఫేడౌట్ అయిపోయారని ఈజీగా డిసైడ్ చేసేస్తారు. టాలెంటెడ్ బ్యూటీ నివేదా పేతురాజ్ విషయంలో కూడా రీసెంట్ గా ఇలాంటి కామెంట్స్ గట్టిగానే వినిపించాయి. తెలుగులో ఆమెకు అవకాశాలు దాదాపు తగ్గిపోయాయనే టాక్ నడుస్తున్న టైమ్ లో.. సడెన్ గా రెండు భారీ ప్రాజెక్ట్స్ లైన్ లో పెట్టి ఇండస్ట్రీకి పెద్ద షాక్ ఇచ్చింది. గతంలో మెంటల్ మదిలో, చిత్రలహరి, బ్రోచేవారెవరురా, అల వైకుంఠపురములో లాంటి సక్సెస్ ఫుల్ సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్న నివేదా పేతురాజ్ కు ఆ తర్వాత ఆశించిన స్థాయిలో సరైన బ్రేక్ రాలేదు. ఆమె కెరీర్ పూర్తిగా స్లో అయిపోయినట్లే అనిపించింది. రీసెంట్ గా వచ్చిన సింగ్ గీతం సినిమాలో కూడా ఆమె కేవలం ఒక చిన్న క్యామియో రోల్ కే పరిమితం అయింది. దీంతో ఆల్మోస్ట్ ఆమె కెరీర్ గ్రాఫ్ పడిపోయిందా అనేలా కామెంట్స్ వచ్చాయి. కానీ ఆమె ప్లానింగ్ వేరేలా ఉంది. విక్టరీ వెంకటేష్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబోలో రాబోతున్న ఆదర్శ కుటుంబం సినిమాలో నివేదా ఒక క్రేజీ ఛాన్స్ దక్కించుకుని అందరి దృష్టి తనవైపు తిప్పుకుంది. త్రివిక్రమ్ సినిమాల్లో లేడీ క్యారెక్టర్స్ కు ఎంత ఇంపార్టెన్స్ ఉంటుందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఈ ప్రాజెక్ట్ లో ఆమె రోల్ చాలా పవర్ ఫుల్ గా, సెకండ్ హాఫ్ లో కథను మలుపు తిప్పేలా ఉండబోతోందని ఇండస్ట్రీ సర్కిల్స్ లో టాక్ వినిపిస్తోంది.



## నేటి నుంచి 'పెద్ది'లో మరో ఆరు నిమిషాల కొత్త సన్నివేశాలు

రామ్‌చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కిన 'పెద్ది' చిత్రంలో కీలక మార్పులు చేశారు. విడుదలై రెండు వారాలు పూర్తయిన నేపథ్యంలో ప్రేక్షకులకు మరింత మెరుగైన అనుభూతి కల్పించేందుకు చిత్రంలో కొత్త సన్నివేశాలను జోడిస్తున్నట్లు నిర్మాతలు ప్రకటించారు. గురువారం నుంచి థియేటర్లలో ప్రదర్శించే వెర్షన్‌లో అదనంగా 5 నిమిషాల 56 సెకన్ల నిడివి గల కొత్త ఫుటేజీని చేర్చనున్నారు. దీంతో సినిమా నిడివి మరింత పెరగనుంది. ఈ విషయాన్ని చిత్ర బృందం సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది. కొత్త సన్నివేశాలతో 'పెద్ది' అనుభూతి మరింత మెరుగవుతుందని పేర్కొంది.

ఇటీవల జాన్వీ కపూర్‌కు సంబంధించిన కొన్ని సన్నివేశాలను చిత్రం నుంచి తొలగించారనే వార్తలు వినిపించాయి. ఈ నేపథ్యంలో కొత్త ఫుటేజీని జోడించడం ఆసక్తికరంగా మారింది. అయితే కొత్తగా చేర్చిన సన్నివేశాల్లో ఏమి ఉంటాయనే విషయాన్ని నిర్మాతలు వెల్లడించలేదు. మరోవైపు, గురువారం నుంచి ఈ చిత్రాన్ని సాధారణ టికెట్ ధరలతో ప్రదర్శించనున్నారు. దీంతో ప్రేక్షకుల ఆదరణ మరింత పెరిగే అవకాశం ఉందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. జూన్ 4న విడుదలైన 'పెద్ది'కి తొలి రోజుల్లో మంచి స్పందన లభించింది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో పలు ప్రాంతాల్లో ఈ చిత్రం బలమైన వసూళ్లు సాధించింది. ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం 14వ రోజున దేశవ్యాప్తంగా రూ.2.45 కోట్ల నికర వసూళ్లు రాబట్టిన ఈ సినిమా మొత్తం ఇండియా నెట్ కలెక్షన్లు రూ.226 కోట్లకు చేరాయి. గ్రాస్ వసూళ్లు రూ.267 కోట్లకు పైగా నమోదైనట్లు సమాచారం. ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద మిశ్రమ స్పందన మధ్య ప్రదర్శితమవుతున్న ఈ చిత్రానికి కొత్త సన్నివేశాలు ఎంతవరకు కలిసివస్తాయన్నది ఆసక్తికరంగా మారింది.

## తిరుమల కొండపై సందడి చేసిన 'మా ఇంటి బంగారం' టీమ్



స్టార్ హీరోయిన్ సమంత నటించిన 'మా ఇంటి బంగారం' సినిమా విడుదలకు సిద్ధమైన వేళ, చిత్ర బృందం తిరుమల శ్రీవారి ఆశీస్సులు తీసుకుంది. గురువారం ఉదయం వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో చిత్ర యూనిట్ సభ్యులు శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. నటి సమంత, ఆమె భర్త, చిత్ర నిర్మాత అయిన రాజ్ నిడిమోరు, దర్శకురాలు నందిని రెడ్డి, నటి–యాంకర్ శ్రీముఖి తదితరులు స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఆలయానికి చేరుకున్న చిత్ర బృందానికి తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వారికి వేదాశీర్వచనం అందించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.

నందిని రెడ్డి దర్శకత్వంలో ఫ్యామిలీ యాక్షన్ కామెడీ డ్రామాగా తెరకెక్కిన 'మా ఇంటి బంగారం' చిత్రం రేపు జూన్ 19న (శుక్రవారం) ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. సినిమా విడుదలకు ఒక్కరోజు ముందు చిత్ర విజయం కోసం స్వామివారిని ప్రార్థించినట్లు చిత్ర బృందం తెలిపింది. ఇప్పటికే ఈ సినిమా ట్రైలర్, ప్రమోషన్లకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించడంతో సినిమాపై అంచనాలు పెరిగాయి.

## 'డ్రాగన్'లో నీల్ నెక్స్ట్ లెవెల్ ప్లాన్.. ఫ్యాన్స్‌కు ఫుల్ ఫీస్ట్!



మ్యాన్ ఆఫ్ మాసెస్ జూనియర్ ఎన్టీఆర్, కేజీఎఫ్ ఫేమ్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవేటెడ్ ప్యాన్-ఇండియా మూవీ 'డ్రాగన్'. ఇటీవలే ఎన్టీఆర్ బర్త్ డే కానుకగా వచ్చిన గ్లిమ్స్ సోషల్ మీడియాను ఎలా షేక్ చేసిందో మనందరికీ తెలిసిందే. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుండగా తాజాగా ఈ మూవీ నెక్స్ట్ షెడ్యూల్‌కు సంబంధించి ఒక మైండ్ బ్లోయింగ్ అప్‌డేట్ బయటకు వచ్చింది. ఈ క్రేజీ న్యూస్ విన్న నందమూరి ఫ్యాన్స్ ఇప్పుడే థియేటర్లలో పూనకాలు గ్యారెంటీ అని ఫిక్స్ అయిపోతున్నారు. ఆ విశేషాలు చూద్దాం..

**శ్రీలంక కొండల్లో హై-ఓల్టేజ్ యాక్షన్:**

ప్రస్తుతం డ్రాగన్ షూటింగ్ రామోజీ ఫిల్మ్ సిటీలో జరుగుతోంది. ఇక టీమ్ ముఖ్యమైన సీన్లు షూట్ చేస్తున్నారు. డ్రాగన్ తదుపరి భారీ షెడ్యూల్ కోసం చిత్ర యూనిట్ మొత్తం శ్రీలంకకు పయనం కానుంది. ప్రశాంత్ నీల్ మార్క్ యాక్షన్ సీన్స్ ఏ రేంజ్‌లో ఉంటాయో మనకు తెలుసు. ఇక శ్రీలంకలోని అద్భుతమైన, కనువిందు చేసే లొకేషన్లలో ఎన్టీఆర్‌పై కొన్ని మైండ్ బ్లాంక్ అయ్యే హై-ఓల్టేజ్ యాక్షన్ సీన్లను ప్లాన్ చేశారు నీల్. వచ్చే నెలలో ప్రారంభం కాబోయే ఈ భారీ షెడ్యూల్‌తో సినిమాకు సంబంధించిన ఒక మేజర్ పార్ట్ షూటింగ్ కంప్లీట్ అవ్వబోతోందని సమాచారం.: ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో కన్నడ క్రష్, బ్యూటిఫుల్ నటి రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా నటిస్తోంది. అలాగే బాలీవుడ్ ఎవర్‌గ్రీన్ స్టార్ అనిల్ కపూర్, మలయాళ వర్సటైల్ యాక్టర్ బిజూ మీనన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇక ఈ భారీ క్యాస్టింగ్ సినిమాపై అంచనాలను మరింత పెంచేస్తోంది. ఈ చిత్రానికి కేజీఎఫ్ ఫేమ్ రవి బస్రూర్ సంగీతం అందిస్తుండగా ఎన్టీఆర్ ఆర్ట్స్ మరియు మైత్రీ మూవీ మేకర్స్ సంయుక్తంగా భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు.


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com